AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 117 | గురువారం 14, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

వార్త 2లో

# సమస్యల నిలయం ధరణి



- ధరణి పోర్టల్‌పై సమీక్ష
- సమస్యల నిలయం ధరణి పోర్టల్
- అన్ని అంశాలపై నివేదిక ఇవ్వాలి
- నవీన్‌మిట్టలకు ఆదేశం
- సీఎం రేవంత్ రెడ్డి



2లో



## డిప్యూటీ సీఎం భట్టి అధికార నివాసంగా ప్రజాభవన్

వార్త 2లో



## మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

వార్త 2లో

# లోక్‌సభలో భద్రతా వైఫల్యం..

## కలర్ స్మోక్ వదిలిన ఆ నలుగురు ఎవరు..?



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా పేరిట విడుదల చేసిన విజిటర్ పాస్‌తో లోక్‌సభలోకి ప్రవేశించిన ఇద్దరు దుండగులు బెంచీలపై నుంచి దూకుతూ కలర్ స్మోక్‌ను వదిలిన ఎంపీలను భయబ్రాంతు లకు గురి చేసిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్లో స్మోక్‌ను వదిలి హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నలుగురిని పోలీసులు అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

**బీజేపీ ఎంపీ విజిటర్ పాస్‌తో.. లోక్‌సభలో చొరబడ్డ ఆగంతకులు**

2లో

## పార్లమెంటు నమూనా తరహాలో తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



పార్లమెంట్ నమూనా తరహాలో తెలంగాణ అసెంబ్లీ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ, శాసన మండలి ఓకే దగ్గర నిర్మాణం ఉంటుందన్నారు. శాసనసభ, శాసన మండలి మినహా మరే ఇతర బిల్డింగ్స్ అసెంబ్లీ ప్రాంగణం లోపల ఉండవని రేవంత్ తేల్చి చెప్పారు. ఇప్పుడు ఉన్న చెట్లను తొలగించకుండా మరింత గ్రీనరీ పెంచాలన్నారు. అసెంబ్లీ కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైల్వే గేట్‌కు అనుకుని ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచాలన్నారు. మెంబర్స్ ఉదయం పూట వాకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు బీఆర్ఎస్ మద్దతు..

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఇవాళ ఉదయం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లకు గడువు విధించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కాంగ్రెస్ తరుపున స్పీకర్ పదవి కి గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కాపీని అసెంబ్లీ కార్యదర్శికి ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీష్ రావు బీఆర్ఎస్ నేతలు హాజరు కానున్నారు. కొత్తగా కొలువుదీరనున్న శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరఫున స్పీకర్ అభ్యర్థిగా మాజీ మంత్రి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. సహజంగా అధికార పార్టీ స్పీకర్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికవుతుంటారు. గడ్డం ప్రసాద్ స్పీకర్‌గా నియమితులైతే తెలంగాణ రాష్ట్రానికి తొలి దళిత స్పీకర్ ఆయనే కానున్నారు. సభలో వారికి మా ట్లాడే అవకాశం ఇచ్చే, వారిని నియంత్రించే అధికారాలు కలిగిన స్పీకర్ పదవిని దళిత నేతకు ఇస్తున్నామన్న భావనను ప్రజల్లోకి పంపేందుకే కాంగ్రెస్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు.

## డ్రగ్స్ వినియోగంపై సినీ పరిశ్రమకు హెచ్చరిక

వార్త 2లో




## కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంటది అసలైన ఆట



- సాధ్యం కానీ హామీలు ఇచ్చింది
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడు పద్దులపై చర్చ జరగలేదు
- కాగ్ ప్రతి ఏడాది నివేదికలు ఇస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

2లో

## పార్లమెంట్‌కే రక్షణ కల్పించని వారు ప్రజలను ఎలా రక్షిస్తారు ?



అధికారం కోల్పోవడం కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీయే ఫోన్ చేస్తే గంటలోపే మీ ముందుంటా రాబోయే రోజుల్లో ఎవరేంటో ప్రజలే గ్రహిస్తారు ఎమ్మెల్యే హరీశ్ రావు

2లో

# లోక్‌సభలో భద్రతా వైఫల్యం..

## కలర్ స్మోక్ వదిలిన ఆ నలుగురు ఎవరు..?

న్యూఢిల్లీ , అక్షిత ప్రతినిధి :

బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా పేరిట విడుదల చేసిన విజిటర్ పాస్‌తో లోక్‌సభలోకి ప్రవేశించిన ఇద్దరు దుండగులు బెంచీలపై నుంచి దూకుతూ కలర్ స్మోక్‌ను వదిలిన ఎంపీలను భయభ్రాంతులకు గురి చేసిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు పార్లమెంట్ ప్రాంగణంలో ఎల్లో స్మోక్‌ను వదిలి హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నలుగురిని పోలీసులు అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

## మరి ఆ నలుగురు ఎవరంటే..?

లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకి ఆందోళన చేసిన వారిని సాగర్ శర్మ, డీ మనోరంజన్(35)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ కూడా కర్ణాటకలోని మైసూర్‌కు చెందిన వారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఇక పార్లమెంట్ వెలుపల కలర్ స్మోక్‌ను వదిలిన వారిని నీలం(42), అమోల్ షిండే(25) గా గుర్తించారు. నీలం హర్యానాకు చెందిన యువతి కాగా, షిండే మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన యువకుడు అని పోలీసులు పేర్కొన్నారు. మనోరంజన్ కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పుచ్చుకున్నాడు. నీలం సివిల్ సర్వీసెస్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.




## బీజేపీ ఎంపీ విజిటర్ పాస్‌తో.. లోక్‌సభలో చొరబడ్డ ఆగంతకులు

న్యూఢిల్లీ : లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు చొరబడి హల్‌చల్ సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. అయితే పట్టుబడ్డ ఆగంతకుల్లో ఒకరైన సాగర్ శర్మ.. మైసూర్ బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా విజిటర్ పాస్‌తో లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీలోకి ప్రవేశించినట్లు నిర్ధారించారు. మరో ఆగంతకుడిని మైసూర్‌కు చెందిన మనోరంజన్ డీగా గుర్తించారు. అతను వృత్తిరీత్యా ఇంజినీర్ అని పోలీసులు తెలిపారు. ఆగంతకుల్లో ఒకరు తమ బూట్లలో దాచుకున్న ఎల్లో కలర్ గ్యాస్‌ను సభలో వదిలారు. దీంతో ఎంపీలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇక పార్లమెంట్ బయట కూడా మరో ఇద్దరు వ్యక్తులు హంగామా సృష్టించారు. టియర్ గ్యాస్‌ను వదిలారు. మహిళతో పాటు మరో వ్యక్తిని అరెస్టు చేశారు పోలీసులు. హర్యానాకు చెందిన నీలమ్ (42) అనే మహిళతో పాటు మహారాష్ట్రకు చెందిన అమోల్ షిండే (25) పార్లమెంట్ బయట టియర్ గ్యాస్ ప్రయోగించినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో మొత్తం నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో విజిటర్స్ పాసులపై స్పీకర్ ఓం బిర్లా నిషేధం విధించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు విజిటర్స్ పాస్‌లపై నిషేధం అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అనారోగ్యం కారణంగా యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం పరామర్శించారు. వెంకట్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రిత్వరగా కోలుకోవాలని ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు. కాగా, ఆయన కొన్ని రోజులుగా గొంతు నొప్పితో బాధపడుతున్నారు. తీవ్రత ఎక్కువ కావడంతో నిన్న ఢిల్లీ నుంచి తిరిగి రాగానే సోమాజిగూడలోని యశోద హాస్పటల్?లో చేరారు. మంత్రికి వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు.. రెండు రోజులు దవాఖానలోనే ఉండాలని సూచించారు. దీంతో ఆయన హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి అధికార నివాసంగా ప్రజాభవన్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

డిప్యూటీ సీఎం భట్టి విక్రమర్కకు అధికారిక నివాసంగా జ్యోతి రావు పూలె ప్రజాభవన్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక మీదట భట్టి అధికారిక నివాసంగా ప్రజా భవన్ ఉండనుంది. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పూలె ప్రజాభవన్‌గా మారుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రజాభవన్ ముందు ఉన్న ఇనుప కంచెలను కూడా తొలగించి వేశారు. గతంలో ప్రగతిభవన్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డిప్యూటీ సీఎం అధికార నివాసంగా ప్రజాభవన్‌ను కేటాయించిన నేపథ్యంలో సీఎం క్యాంపు కార్యాలయం కోసం అధికార వర్గం మరో భవనాన్ని అన్వేషిస్తున్నట్లు సమాచారం.

## మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు అయ్యింది. గిరిజనుల భూములు కబ్జా చేశారని ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో మల్లారెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేశారు. 47 ఎకరాలు కబ్జా చేశారని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మార్వోతో పాటు మల్లారెడ్డిపై ఫిర్యాదు రావడంతో నాలుగు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. మల్లారెడ్డితో పాటు అతని అనుచరులు 9 మందిపై 420 చీటింగ్ కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ నమోదు అయ్యింది.

## కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంటది అసలైన ఆట

సాధ్యం కానీ హామీలు ఇచ్చింది

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడు పద్దులపై చర్చ జరగలేదు

కాగ్ ప్రతి ఏడాది నివేదికలు ఇస్తుంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్ , అక్షిత ప్రతినిధి :

సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. బుధవారం స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ కేటీఆర్ నామినేషన్‌పై సంతకం చేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడు పద్దులపై చర్చ జరగలేదన్నారు. కాగ్ ప్రతి ఏడాది నివేదికలు ఇస్తుంది. ఏటా ఆడిట్ లెక్కలు తీస్తున్నారని చెప్పారు. మేం ఏటా పద్దులపై శ్వేత పత్రం విడుదల చేశామని గుర్తు చేశారు. లెక్కలు వేసుకొని హామీలు ఇస్తారా? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా? అని ప్రశ్నించారు. అలవి కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంది అసలైన ఆట అన్నారు. రుణమాఫీపై రాహుల్ గాంధీ హామీనిచ్చారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లో రుణమాఫీ చేస్తామన్నారు. తొలి కేబినేట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధ, రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల కుప్ప చేశారని, రేపటి గవర్నర్ ప్రసంగంలో ఇదే పాత చింతకాయ పచ్చడి చెప్తారన్నారు. ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో 45 వేల ఉద్యోగాలు ఇస్తామంటున్నా రు. ఎలా ఇస్తారని అడిగితే సమాధానం చెప్పడం మాత్రం లేదన్నారు.

## పార్లమెంట్‌కే రక్షణ కల్పించని వారు ప్రజలను ఎలా రక్షిస్తారు ?

అధికారం కోల్పోవడం కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే

అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీయే

ఫోన్ చేస్తే గంటలోపే మీ ముందుంటా

రాబోయే రోజుల్లో ఎవరేంటో ప్రజలే గ్రహిస్తారు

ఎమ్మెల్యే హరీశ్ రావు

మెదక్ : పార్లమెంటుకు రక్షణ లేకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. లోక్‌సభలో బుధవారం జీరో అవర్ జరుగుతుండగా విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు కిందకు దూకి గ్యాస్‌ను వదలడంపై మంత్రి స్పందించారు. పార్లమెంట్‌కే రక్షణ కల్పించని కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఎలా రక్షిస్తారని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి భద్రత కట్టదితం చేయాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని గెలిపించినందుకు శిరస్సు వంచి వందనం చేస్తున్న. అధికారం కోల్పోవడం కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే. అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఎప్పుడు అందు బాటులో ఉంటూ ఫోన్ చేస్తే గంటలోపే మీ ముందుంటానని హామీనిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం . స్థానిక ఎన్నికల్లో కష్టపడి పని చేద్దామన్నారు. అధికార పార్టీ నాయకులు మానసికంగా ఇబ్బంది పెడతారు కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దన్నారు. రాబోయే రోజుల్లో ఎవరేంటో ప్రజలే గ్రహిస్తారు. పనితనం తప్పా పగతనం తెలియని వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. తప్పొప్పులను సవరించుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామన్ని వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఒడిదుడుకులు సహజమే. కాంగ్రెస్ హామీల అమలు కోసం ప్రజల పక్షాన నిలబడతాం. కాంగ్రెస్ అభ్యర్థి సొంత మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ అడ్డుకట్ట వేసింది. నర్సాపూర్లో పుకార్లను పటాపంచలు చేసి విజయం సాధించామన్నారు.

## సమస్యల నిలయం ధరణి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ధరణి పోర్టల్‌పై సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహలతో కలిసి బుధవారం సీఎం సచివాలయంలో ధరణి పై సమీక్షించారు. ధరణి పోర్టల్‌పై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భూముల సర్వే, డిజిటలైజేషన్, టైటిల్ గ్యారంటీ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.83 కోట్లు ఇచ్చిందన్న సీఎం.. ఆ నిధులు ఏమయ్యాయని అధికారులను ప్రశ్నించారు. నిషేధిత భూముల జాబితా, అసైన్డ్, పట్టా భూముల వివరాలు సహా మంత్రులు లేవనెత్తిన అన్ని అంశాలపై నివేదిక ఇవ్వాలని నవీన్ మిట్టల్ ను సీఎం ఆదేశించారు. భూముల డిజిటలైజేషన్ కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ సమస్యల నిలయంగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్టు సమాచారం. ధరణిని రద్దు చేసి ఆ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ దిశగా ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో కలిసి ధరణిపై దాదాపు 2గంటల పాటు సమీక్షించారు.

## హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన తలసాని మాజీ ఓఎస్డీ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :



పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో దస్త్రాలు మాయం కేసులో తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. ఈనెల 9న తనపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈనెల 16కి వాయిదా వేసింది. మాసబ్‌ట్యాంక్ పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ ఛాంబర్ ఉంది. డిసెంబర్ 8న సాయంత్రం కిటికీ గ్రిల్స్ తొలగించి కొందరు కార్యాలయంలోకి ప్రవేశించారు. అక్కడి నుంచి కీలక పత్రాలు, కంప్యూటర్లలోని హార్డ్‌డిస్క్‌లు ఎత్తుకెళ్లినట్టు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు హల్‌చల్ చేశాయి. అదే రోజు రాత్రి అక్కడ వాచ్‌మన్‌గా పనిచేస్తున్న ఎం.లక్ష్మయ్య ఆ కార్యాలయ తాళాలు తీసి ఉండటం గమనించారు. అనుమానం వచ్చి చూడగా లోపల ఫైళ్లు, కంప్యూటర్లు, బీరువాలు చిందరవందరగా కనిపించాయి. మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కల్యాణ్, కంప్యూటర్ ఆపరేటర్ మోహన్, ఎలీజాన్, వెంకటేష్, మరో ఇద్దరు ఎటువంటి అనుమతి లేకుండా కార్యాలయంలోకి ప్రవేశించారని లక్ష్మయ్య నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కొన్ని పత్రాలు మాయమయ్యాయని పశుసంవర్ధకశాఖ అధికారులు మధ్య మండలం డీసీపీ శ్రీనివాస్‌కు తెలపగా.. ఆయన కార్యాలయాన్ని పరిశీలించారు.

## ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్ సాయ్ ప్రమాణస్వీకారం



హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

ఛత్తీస్‌గఢ్‌లో ఇవాళ నూతన సర్కార్ కొలువుదీరింది. బీజేపీ అభ్యర్థి విష్ణుదేవ్ సాయ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ సావో, ఎమ్మెల్యే విజయ్ శర్మ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం చేశారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేగా విష్ణుదేవ్‌ను గెలిపిస్తే.. అధికారంలోకి వచ్చాక ఆయనకు పెద్ద పదవి వచ్చేలా చూస్తామని అమిత్‌షా ఒక సభలో చెప్పడం గమనార్హం. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని చెప్పడం ప్రస్తావనార్హం.

## లోక్ సభ స్పీకర్‌కు రాజీనామాను సమర్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన లోక్ సభ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా తాను రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. తొలుత తన భార్య పద్మావతిరెడ్డితో కలిసి ఢిల్లీ జన్‌పథ్‌లో ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిశారు. అక్కడి నుంచి పార్లమెంటుకు వెళ్లారు. అక్కడ స్పీకర్‌కు తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. 'నేను పార్లమెంటుకు వెళ్లి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు రాజీనామాను సమర్పించాను' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ట్వీట్ చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి 2019 లోక్ సభ ఎన్నికల్లో నల్గొండ లోక్ సభ స్థానం నుంచి గెలుపొందారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ నుంచి గెలిచి, రేవంత్ రెడ్డి కేబినెట్లో చోటు దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన లోక్ సభ సభ్యత్వానికి రాజీనామాను సమర్పించారు.



## డ్రగ్స్ వినియోగంపై సినీ పరిశ్రమకు హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గతంలో హైదరాబాద్ డ్రగ్స్ వినియోగంపై పలు కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ మాఫియాకు హైదరాబాద్ నూతన సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారితో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా నేరాలు చేసేవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వినియోగం ఉందని తెలుస్తోందని డ్రగ్స్ మూలాలు ఉంటే ఎవరినైనా సహించేది లేదని హెచ్చరించారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు సినీ పెద్దలతో చర్చిస్తామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి హైదరాబాద్‌లో చోటు లేదన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డినేడు ఫోన్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న పలు పెండింగ్ అంశాలు, పరస్పర సహకారం కోసం కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి విషయంలో పూర్తి సహాయ సహకారాలందించాలని సి.ఎం, కోరారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉండేలా సమావేశం ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కిషన్ రెడ్డిని ముఖ్యమంత్రి కోరారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన నటుడు నాగార్జున



హైదరాబాద్

: తుంటి మార్పిడి చికిత్స అనంతరం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ యశోద ఆసుపత్రిలో కోలుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు కేసీఆర్‌ను పరామర్శించారు. తాజాగా నటుడు నాగార్జున కూడా యశోద ఆస్పత్రిలో కేసీఆర్‌ను కలుసుకున్నారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్‌ను కలుసుకోవడంపై నాగార్జున హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆయన పూర్తిగా కోలుకుంటారని తెలిపారు.

# నిర్దేశిత గడువులోగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు పూర్తి చేయాలి

### బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా



**వరంగల్,అక్షిత బ్యూరో :**

నిర్దేశిత గడువులోగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్. నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.వరంగల్ లక్ష్మిపురం మార్కెట్ లో అధునాతనంగా నిర్మితమవుతున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రూ.24 కోట్ల వ్యయంతో నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతున్నదని, గడువులోగా అట్టి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచించారు.అనంతరం వరంగల్ శంభునిపేట నాగమయ్య ఆలయ సమీపంలో నిర్మితమైన అంతర్గత సిసి రోడ్డును, తెలంగాణ కాలనీ శంభునిపేటలో కొత్తగా నిర్మించిన సిసి రోడ్డు, డ్రైన్ పనుల సంబంధిత బిల్లుల చెల్లింపు కోసం అట్టి పనులను, కరీమాబాద్ ప్రాంతంలో ఇటీవల నిర్మితమైన కమ్యూనిటీ హాల్ నుబిల్లుల చెల్లింపుల నిమిత్తం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు, అనంతరం కరిమబాద్ కీర్తి బార్ వద్ద నిర్మించిన కల్వర్టు అప్రోచ్ రోడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రవి కిరణ్ ఏఈలు హబీబ్, ముజామిల్ ఖాన్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు, క్రీడల్లో రాణించాలి కలెక్టర్ సిక్త పట్నాయక్





**వరంగల్,అక్షిత బ్యూరో :**

బుధవారం కాజీపేట మండలం కడిపికొండ శివారులో ఉన్న కేంద్రీయ విద్యాలయం లో 15వ వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వెల్కమ్ బ్యాండ్ లతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అనీ అన్నారు. క్రీడల్లో సమిష్టిగా సాగుతూ దానితి పాటు చదువుల్లోనూ క్రమశిక్షణ తో రాణిస్తూ జీవితం లో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలన్నారు.క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మానసిక, శారీరక శక్తి పెరగడంతో పాటు, సమగ్రత టీమ్ స్పిరిట్ , సాంఘిక బాధ్యతను తీసుకోవడం.. నాయకత్వ లక్షణాలు మెరుగు పడుతాయన్నారు. యోగా, మెడిటేషన్, క్రీడలు బో ధనలో తప్పని సరి కావాలని టీచర్ లకు సూచించారు.విద్యార్థులు క్రీడల్లో చక్కని ప్రదర్శన చేసారు అని, కేంద్రీయ విద్యాలయ అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శుభషిణి,శ్రీనివాస్, కవిత వెంకన్న విద్యార్థుల తల్లీ దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం... ఎమ్మెల్యే నాయిని

**వరంగల్,అక్షిత బ్యూరో:**



హనుమకొండ వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మాదిరిగా క్రీడారంగంలోనూ దివ్యాంగులు ముందుకెళ్తున్నారని అన్నారు. దివ్యాంగులు క్రీడల్లో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చి జిల్లా సంక్షేమ శాఖ ప్రోత్సహించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వైకల్యాన్ని అధిగమించేలా దివ్యాంగులను ఉత్సాహపరిచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శు క్లా మాట్లాడుతూ క్రీడలు మనలోని శక్తిని, ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. మధురిమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు క్రీడా పోటీల్లో ఆత్మవిశ్వాసంతో పాల్గొంటుండడం అభినందనీయమన్నారు. ఈ నెల 15వ తేదీన హనుమకొండ అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడల్లో పాల్గొన్న దివ్యాంగులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. వేడుకలకు దివ్యాంగులు హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా పరుగు, షాట్ పుట్, జావెలిన్ త్రో, చెస్, క్యారమ్స్, తదితర క్రీడా పోటీల్లో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ ఈ.వి. శ్రీనివాసరావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు బిల్లా మహేందర్, సురేష్, ధనుంజయ, తదితరులతో పాటు మల్లికాంబ మనోవికాస కేంద్రం, బన్ను మనోవికాస కేంద్రం, శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాల, స్పందన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే



**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఇటీవల వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నూతన శాసనసభ్యుడిగా ఎన్నికైన నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.

# జనగామ జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి సంతాప సభ..

### మాజీ మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు పళ్ళ, కడియం!...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో కీర్తిశేషులు జనగామ జిల్లా జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి సంతాప సభకు విచ్చేసిన జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు, జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు, మహిళలు, సంపత్ రెడ్డి అభిమానులు, పెద్ద ఎత్తున విచ్చేసి సంతాపం తెలిపారు...

# తమిళనాడు, ఛత్తీస్ఘడ్ పోలీస్ అధికారుల అభినందనలు అందుకున్న కానిస్టేబుల్



**వరంగల్,అక్షిత బ్యూరో :**

ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడిన నిందితుల సమాచారమందించి నిందితులను పట్టుకొవడంలో సహకరిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ అలీని అభినందిస్తు తమిళనాడు, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాలకు చెందిన ఉన్నత పోలీసు అధికారులు పంపించిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కానిస్టేబుల్ అలీకి పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం అందజేసారు.

# కేసీఆర్ కు ఎంపీ రవిచంద్ర పరామర్శ

ఖమ్మం/అక్షిత బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం రాత్రి యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్ర ప్రజలందరి దీవెనలు మెండుగా ఉన్నాయని త్వరితగతిన కోలుకుని ప్రజా సేవకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా రవిచంద్ర సీఎం కేసీఆర్ ను కోరారు.



# అక్రమ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**



చందానగర్ సర్కిల్ పరిధిలో గల మియాపూర్ డివిజన్,, బాలాజీ వీధి నెంబర్ 41 లోని లావణ్య బోసుబాబు అనే దంపతులు తమ ప్లాట్ నెంబర్ 59/4 లో కేవలం జి ప్లస్ 2 పర్మిషన్ తీసుకొని అక్రమంగా అదనపు అంతస్థులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ సంఘం శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు రాత పూర్వతంగా పిర్యాదు చేసినట్లు తెలిపారు. కేవలం వంద గజాల స్థలం లోనే 6 అంతస్థులకు పైగా అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నా అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదని ప్రశ్నించాడు. ఇలాంటి అక్రమ నిర్మాణం వల్ల సామర్థ్యానికి మించిన నీరు , డ్రైనేజ్ సమస్యలతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అదికారులకు వినతిపత్రం అందజేసినట్లు అయన తెలిపారు.

# లోక్ సభ స్పీకర్ కు రాజీనామా లేఖ అందజేసిన ఎంపీ కొత్తా ప్రభాకర్ రెడ్డి

### -శాలువాతో స్పీకర్ ను సత్కరించిన బీఆర్ఎస్ ఎంపీలు నామ నాగేశ్వరరావు తదితరులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణాలోని దుబ్బాక అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి బీఆర్ ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తా ప్రభాకర్ రెడ్డి బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేశారు.ఈ మేరకు న్యూఢిల్లీలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలసి రాజీనామా లేఖను అందజేశారు.ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను స్పీకర్ కు వివరించారు.అనంతరం పార్టీ ఎంపీలు శాలువా పుష్ప గుచ్ఛంతో స్పీకర్ ను మర్యాదపూర్వకంగా సత్కరించారు. స్పీకర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు బీబీ పాటిల్ మన్నెం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి ఆర్థిక చేయూత.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం నవంబర్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ సభ్యుల చేతులమీదుగా సత్యం శ్రీరంగం కార్యాలయంలో అందించడం జరిగింది.

# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర కు శుభాకాంక్షలు తెలిపిన. పాండురంగ రావు.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిగా ఎన్నికైన అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజానర్సింహా ను బుధవారం బంజారాహిల్స్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం (10,000 ) పంపించిన పగడాల సైదులు ...

అక్షిత, తిరుమలగిరి (సాగర్):

తిరుమలగిరి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన కాసిమల్ల జానమ్మ వృద్ధురాలు అనారోగ్యంతో మరణించింది. విషయము తెలుసుకున్న పగడాల సైదులు యాదవ్ తాను రాలేకపోవడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించినారు ,సింగం నాగేశ్వరరావు, కాసిమల్ల నాగరాజులచే అంతిమ దహన సంస్కారాల నిమిత్తం (10,000) పది వేల రూపాయలను మృతురాలి కుమారులకు కాసిమల్ల నరసింహ ,కాశీమల్ల కృష్ణయలకు, ఆర్థిక సహాయం అందేటట్లు చేశారు. తిరుమలగిరి గ్రామంలో ఏ విధమైన కార్యాలలోనైన తన వంతుగా సహాయం చేస్తూ తిరుమలగిరి గ్రామస్తులకు నేనున్నాను అని భరోసా కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు ఆయన చేస్తున్న సేవలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాలని పెద్దలు చింతమల్ల . వెంకటయ్య, సత్రశాల వెంకటయ్య, తదితరులు ఉన్నారు....

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

# ఉక్రెయిన్ పోరుపై పశ్చిమ దేశాల మల్లగుల్లాలు !

యుద్ధం త్వరగా ముగియాలని మేము ఎంతగా కోరుకుంటున్నప్పటికీ సమీప కాలంలో ఉక్రెయిన్ పోరు ముగిసేట్లు లేదని, అందుకే ఒత్తిడిని మరింత పెంచాల్సి ఉంటుందని జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ అధికార సోషల్ డెమోక్రటిక్ పార్టీ సమావేశంలో చెప్పాడు. మేం వూరికే వదలి పెడతామని పుతిన్ అనుకోవద్దని కూడా అన్నాడు. అమెరికా తరువాత ఉక్రెయిన్‌కు అతి పెద్ద మద్దతుదారుగా జర్మనీ ఉంది, భారీ మొత్తంలో ఆయుధాలను అందిస్తున్నది. పాలస్తీనా లోని గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నందున ఉక్రెయిన్‌కు అమెరికా అదనపు సాయం అందకపోతే ఉక్రెయిన్ గతి ఏమిటని అనేక మంది పశ్చిమ దేశాల విశ్లేషకులు ఆందోళన వెల్లడిస్తున్నారు. 'అదిగో పుతిన్ సేనలను తరిమి కొడుతున్నాం. ఇదిగో రష్యా ఆధీనంలోకి వెళ్లిన ప్రాంతాలను తిరిగి తెచ్చుకుంటున్నాం.' అని గడచిన 658 రోజులుగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా, పశ్చిమ దేశాల నేతలు చెబుతూనే ఉన్నారు. పరిస్థితిలో మార్పు లేదు. రష్యా సైనిక చర్య కొనసాగుతూనే ఉంది.




తమ ఆధీనంలోకి వచ్చిన ప్రాంతాలతో సహా త్వరలో ఎన్నికలు జరపబోతున్నామని ప్రకటించింది. దీంతో పశ్చిమ దేశాలు మరోసారి ఉక్రెయిన్ మీద దృష్టి సారించాయి. పోతున్న పరువును నిలుపుకొనేందుకు కొత్త ఎత్తుగడల గురించి మల్లగుల్లాలు పడుతున్నాయి. దాన్లో భాగంగానే హడావుడిగా జెలెన్‌స్కీని సోమవారం నాడు వాషింగ్టన్ రప్పించారు. ప్రారంభంలో తగిలిన ఎదురుదెబ్బల తరువాత రష్యా మిలిటరీ కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నది. గతం కంటే ఎక్కువగా సైనికులు, క్షిపణులు, మందుగుండును సమకూర్చుకుంది. ఇరాన్ నుంచి పెద్ద సంఖ్యలో యుద్ధ రంగంలో వినియోగించే డ్రోన్లను సమీకరించింది. పశ్చిమ దేశాలు మిలిటరీ, ఆర్ధికసాయం ఎంత చేసినా ఫలితం లేకపోవటంతో అమెరికా యంత్రాంగంలో ఆందోళన మొదలైంది. సైనిక చర్య వచ్చే ఏడాది కూడా కొనసాగితే అది జో బైడెన్ ఎన్నికల మీద ప్రభావం చూపుతుంది. ఓడిపోతున్న ఉక్రెయిన్‌కు మనమెందుకు సాయం చేయాలని ప్రతిపక్ష రిపబ్లికన్లు ప్రశ్నిస్తున్నారు. దిక్కుతోచని జో బైడెన్ గత వారంలో పార్లమెంటులో మాట్లాడుతూ పుతిన్‌ను గెలవనివ్వకూడదు. అది మన జాతీయ, మన స్నేహితుల అంతర్జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉంది. ఉక్రెయిన్‌కు మన సాయంలో అంతరాయం ఏర్పడితే పుతిన్ స్థానం బలపడుతుందని వాపోయాడు. వచ్చే ఏడాది జర్మనీలో జరిపే యుద్ధ విన్యాసాల తరువాత కొత్త ఎత్తుగడలకు ఒక రూపం వస్తుందని భావిస్తున్నారు. కొత్త వ్యూహంతో ముందుకు పోనట్లయితే ఓడే అవకాశం ఉందని అమెరికా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 111 బిలియన్ డాలర్ల సాయం చేశామని, అదంతా బూడిదలో పోసిన పన్నీరైనందున ఇంక సాయం అనవసం ˊమని రిపబ్లికన్లు పెదవి విరుస్తున్నారు. ఇచ్చినదానితో సర్దుకొని పోరు సాగించాలి తప్ప ఎక్కువగా ఆశించవద్దని కూడా పరోక్షంగా సందేశాలిస్తున్నారు. ఎంత ఇస్తామనేది పక్కన పెడితే రానున్న సంవత్సరంలో గత రెండు సంవత్సరాలలో చేసిన మాదిరి సాయం చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు.

రానున్న రోజుల్లో గట్టి ప్రతిఘటన ఇస్తే వచ్చే ఏడాది చివరికి లేదా 2025లో రష్యాతో సంప్రదింపులకు అర్థం ఉంటుందని, భారం మొత్తం ఉక్రెయిన్ మీద పెట్టే విధంగా అమెరికన్లు మాట్లాడుతున్నారు. ఎత్తుగడలను మార్చకపోతే మొదటి ప్రపంచ యుద్ధంలో 1916లో పెద్ద సంఖ్యలో సైనికులను పోగొట్టుకున్నా సాధించిందేమీ లేనట్లుగా ఉక్రెయిన్ పరిస్థితి ఉంటుందని హెచ్చరించినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. ఎదురుదాడుల పేరుతో ఉక్రెయిన్ ప్రారంభించిన చర్యల్లో పెద్ద సంఖ్యలో మరణించిన, గాయపడిన సైనికులు ఉన్నట్లుగా కూడా పేర్కొన్నది. వియత్నాం, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా వైఫల్యం మాదిరి 2023లో ఉక్రెయిన్ పరిస్థితి ఉందని విమర్శకులు పేర్కొన్నారు. చివరి యత్నంగా అమెరికా స్వయంగా తన సీనియర్ కమాండర్లు ఆంటోనియో అగుటో జూనియర్ వంటి వారు ఎక్కువ సమయం కీవ్‌లో, జర్మనీలో ఉండి సమన్వయం చేసేందుకు పంపాలని నిర్ణయించింది. ఉక్రెయిన్ ఎదురు దాడుల్లో సాధించిందేమీ లేకపోగా అమెరికా అంచనా వేసినదాని కంటే రష్యా సేనలు బలంగా ఉన్నట్లు తేలింది. అంతేకాదు రష్యా ఎంతగా తన సేనలను బలపరుచుకుంటున్నదన్న అంచనాలో కూడా అమెరికా విఫలమైంది. ప్రస్తుతం ఇరవై శాతం ఉక్రెయిన్ ప్రాంతం రష్యా ఆధీనంలో ఉంది. కోల్పోయిన ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకోవాలని చూడవద్దని అమెరికా అంటోంది. యుద్ధం ముగియాలంటే ఉక్రెయిన్ కొంత భాగాన్ని రష్యాకు కోల్పోవాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ రాక సందర్భంగా అమెరికా రిపబ్లికన్ సెనెటర్ జెడి వాన్స్ చెప్పాడు. యుద్ధం త్వరగా ముగియాలని మేము ఎంతగా కోరుకుంటున్నప్పటికీ సమీప కాలంలో ఉక్రెయిన్ పోరు ముగిసేట్లు లేదని, అందుకే ఒత్తిడిని మరింత పెంచాల్సి ఉంటుందని జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ అధికార సోషల్ డెమోక్రటిక్ పార్టీ సమావేశంలో చెప్పాడు. మేం వూరికే వదలి పెడతామని పుతిన్ అనుకోవద్దని కూడా అన్నాడు. అమెరికా తరువాత ఉక్రెయిన్‌కు అతి పెద్ద మద్దతుదారుగా జర్మనీ ఉంది, భారీ మొత్తంలో ఆయుధాలను అందిస్తున్నది. పాలస్తీనా లోని గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నందున ఉక్రెయిన్‌కు అమెరికా అదనపు సాయం అందకపోతే ఉక్రెయిన్ గతి ఏమిటని అనేక మంది పశ్చిమ దేశాల విశ్లేషకులు ఆందోళన వెల్లడిస్తున్నారు. మార్చి నాటికి పది లక్షల ఫిరంగి గుండ్లను అందించాలన్న లక్ష్యం నెరవేరేట్లు కనిపించటం లేదని, మరోవైపు ఉత్తర కొరియా నుంచి అంతకంటే ఎక్కువగా రష్యా పొందవచ్చని చెబుతున్నారు. తమ కంటే పది నుంచి 30 రెట్ల వరకు ఫిరంగి గుండ్లు రష్యన్ల వద్ద ఉన్నాయని ఒక ఉక్రెయిన్ సైనికుడు చెప్పినట్లు జర్మన్ పత్రిక డెర్ స్పీగల్ రాసింది.

## అప్పులభారంతో ఉరేసుకొని దంపతులు ఆత్మహత్య

**ముదినేపల్లి (కృష్ణా) :**

" అప్పు తీర్చాక చనిపోదాం అనుకున్నాం. మా మీద మాకు అసహ్యం పుట్టి చనిపోతున్నాం." అని భార్యభర్తలు అప్పులభారంతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం సాయంత్రం ముదినేపల్లి మండలంలో జరిగింది. స్థానిక వివరాల మేరకు ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెం గ్రామానికి చెందిన పరసా మాతనాగబాబు (30)కు, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటకు చెందిన అనూష (28)కు 2015లో వివాహం జరిగింది. వీరికి ఆరేళ్ల కుమారుడు, నాలుగేళ్ల కుమార్తె ఉన్నారు. నాగబాబు గ్రామంలోనే రొయ్యలు సాగు చేశారు. ఈ ఏడాది జూన్‌తో చెరువు లీజు పూర్తి కాగా, సుమారు రూ.10 లక్షల మేర అప్పులపాలయ్యారు. దీంతో భార్య నగలను తాకట్టు పెట్టారు. నాగబాబు తండ్రి కొంత అప్పు తీర్చినప్పటికి ఇంకా ఉంది. రొయ్యల సాగుతో నష్టపోయిన నాగబాబు, దానిని విరమించుకొని సింగరాయపాలెం లోని ప్రైవేటు పరిశ్రమలోని ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్నారు. మరోవైపు మూడు నెలల క్రితం భార్యతో ఇంటి వద్దే సోడా బండి పెట్టించారు. నిన్న సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో పైకప్పునకు రెండు చీరలతో ఉరేసుకుని దంపతులు మృతి చెందారు. పక్క ఇంట్లో నివాసముంటున్న నాగబాబు తల్లి వెంకటరమణ కూలిపనికి వెళ్లి వచ్చి సాయంత్రం మినపప్పు కోసం వెళ్లి చూడగా, భార్యాభర్తలు ఇంటి దూలానికి ఉరేసుకొని వేలాడుతూ కనిపించారు. వెంటనే స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించడానికి యత్నించగా అప్పటికే వారిద్దరూ మృతి చెందారు. పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వచ్చేసరికి విగతజీవులుగా పడి ఉన్న తల్లిదండ్రులను చూసిన ఆ చిన్నారులు కంటనీరు పెట్టడం




చూపరులను కలచివేసింది. కైకలూరు రూరల్ సిఐ కృష్ణకుమార్, ఎస్ఐ వెంకటకుమార్ సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మొక్కలు మాట్లాడటం చూడొచ్చు!

మొక్కలకు ప్రాణం ఉంది (1901లో జగదీశ్ చంద్రబోస్) అని విన్నాం. ఇప్పుడు మొక్కలు మాట్లాడతాయంటున్నారు శాస్త్రవేత్తలు. అవును. ప్రమాదంలో ఉన్న, గాయపడిన మొక్కలు కొన్ని రసాయన సమ్మేళనాలను విడుదల చేస్తాయట. వాటిని ఇతర మొక్కలకు అందించటం, అవి గ్రహించటం ప్రక్రియల దృశ్యమానాన్ని గుర్తించారు శాస్త్రవేత్తలు. అప్పుడే కత్తిరించిన గడ్డి వాసనను గమనిస్తే మొక్కల మధ్య సంభాషణను వినవచ్చు అంటున్నారు వారు. నిజంగా అద్భుతం కదా.. గాలిలోకి విడుదలయ్యే ఆ రసాయన సమ్మేళనం పేరు 'గ్రీన్ లీఫ్ వోలటైల్స్ . ఆ సమయంలో ఒక రకమైన వాసన వస్తుంది. 'ఆ వాసనే ఇతర మొక్కలకు ప్రమాద హెచ్చరిక' అని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. ఈ లక్షణం ద్వారా మొక్కలు వాటంతటవే వ్యవసాయ తెగుళ్ళతో పోరాడి తమను తాము రక్షించుకునే అవకాశం ఉందేమో పరిశోధనల్లో తెలియాల్సి ఉందంటున్నారు. అలా అయితే పురుగు మందుల అవసరం లేకుండా చేయాలనే దిశగా పరిశోధనలున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రమాదం-సిగలింగ్ రిలే !

మైక్రోస్కోప్‌లను తయారుచేయడం పట్ల మక్కువ ఉన్న సైతామా విశ్వవిద్యాలయ ప్రొ. మసాత్సుగు టయోటా.. ఈ హెచ్చరిక సంకేతాలను, ప్రతిస్పందించే మొక్కలను గుర్తించారు. ఈ ప్రక్రియ ద్వారా పురుగుమందులు లేకుండా పంటలను రక్షించడానికి మార్గం సుగమం చేయవచ్చంటున్నారు ఆయన. తన పరిశోధనల ద్వారా పురుగుమందులను నియంత్రించే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నాట్‌కో ఫార్మా శాస్త్రవేత్త అబ్దుల్ రషీద్ వార్, మొక్కలకు రెండు ప్రధాన రక్షణ విధానాలుంటాయన్నారు. %జు-2-నాూా్గ -3-నాూా% అనేవి జిఎల్‌వి పరమాణువులు. ఇవి ఉప ఉత్పత్తులుగా విడుదలవుతాయని, వాటినుంచి వెలువడే ప్రతిచర్యలు గొలుసుగా కొనసాగుతాయన్నారు. మొక్కలను తినే కీటకాలకు రుచిగా లేకుండాను, జీర్ణించుకోలేని విధంగాను రసాయనాలు విడుదలవుతాయని ఆయన వివరించారు. జిఎల్‌విలకు గురైన తర్వాత ఉత్పరివర్తన చెందిన ఆవాల మొక్కలో జన్యువుల ఉనికిని, సమ్మేళనాలను ప్రమాద సంకేతాలుగా గ్రహించాయి. తమను తాము రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవడం ప్రారంభించాయని డాక్టర్ గిల్రారు చెప్పారు. డా. టయోటా ఆవాల మొక్కలో అరబిడోప్సిస్ థాలియానా జన్యువును చొప్పించారు. దీనివల్ల కీటకం ఆకును కొరికిన వెంటనే ఆకులోని మీసోఫిల్స్ కణాల్లో క్యాల్షియం అయాన్లు విడుదలై ఆకులు మెరుస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడానికి ప్రత్యేక సూక్ష్మదర్శినిని ఏర్పాటు చేశారు ఆయన. మొక్కను తాకడం, కత్తెరతో కత్తిరించడం, గొంగళి పురుగు తినే సమయంలో ఆకుల ప్రతిస్పందనను ఆయన కెమెరాలో బంధించారు. ఈ మొక్కకు జరిగే నష్టాన్ని మరొక మొక్క విన్నప్పుడు ప్రతిస్పందనగా మెరుస్తుందని ఆయన అన్నారు. జిఎల్‌విల సహాయంతో పంటలకు తెగుళ్ళు రాకుండా చేయడంలో మరిన్ని లోతైన పరిశోధనలు అవసరమన్నారు డాక్టర్ ఫార్మర్. ఇలాంటి అధ్యయనాలు చాలా సవాలుగా ఉంటాయనీ, ఎందుకంటే సమ్మేళనాలు గాలిలో కరిగిపోతాయని ఆయన అన్నారు. సిద్ధాంత్ పుస్దేకర్ మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసిన సైన్స్ రచయిత. ఈ పరిశోధనలకనుగుణంగా కీటకాల ప్రవర్తన, ప్రకతి సంభాషణలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన జీవశాస్త్రం, తత్వశాస్త్రాలపై 'ది పర్పస్ పాడ్‌కాస్ట్' ను రూపొందించే ప్రాజెక్ట్ రూపకల్పనలో ఉన్నారు.



## దుబాయ్ పోలీసుల అదుపులో మహాదేవ్ బెట్టింగ్ యాప్ యజమాని



**దుబాయ్ :**

మహదేవ్ బెట్టింగ్ యాప్ యజమానుల్లో ఒకరైన రవి ఉప్పల్‌ను దుబాయ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా అతనిని దుబాయ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు బుధవారం వెల్లడించాయి. గతవారం రవి ఉప్పల్‌ను అదుపులోకి తీసుకున్నారని, త్వరలో అతనిని భారతదేశానికి పంపే అవకాశం ఉన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. మరో యజమాని సౌరభ్ చంద్రఖర్ కోసం కూడా దుబాయ్ పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. రోజుకు రూ.200 కోట్ల లాభాన్ని ఆర్జించిన మహాదేవ్ యాప్ ఛత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజకీయంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ యాప్ ప్రమోటర్లు అప్పటి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌కు రూ. 508 కోట్లు చెల్లించారని క్యాష్ కొరియర్ అసిమ్ దాస్ పేర్కొన్నట్లు ఈడి ఆరోపించింది. అయితే కొరియర్ కుట్రలో భాగంగా తనను ఇరికించారని .. తాను ఎవరికీ నగదు చెల్లించలేదని కోర్టుకు తెలిపారు. విచారణలో.. రవి ఉప్పల్ పసిఫిక్ మహాసముద్రంలోని వనౌటు అనే దేశానికి చెందిన పాస్‌పోర్ట్‌తో స్వేచ్ఛగా తిరుగుతున్నాడని, అయితే భారత దేశ పౌరసత్వాన్ని వదులుకోలేదని తేలింది. అలాగే ఈ పాస్‌పోర్ట్ సాయతో ఆస్ట్రేలియన్ వీసా కోసం దరఖాస్తు చేసినట్లు ఈడి తెలిపింది. ఈ యాప్ మరో ప్రమోటర్ అయిన సౌరభ్ చంద్రశేఖర్ వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో దుబాయ్‌లో రూ. 200 కోట్లతో జరిగిందని, పలువురు బాలీవుడ్ ప్రముఖులు హాజరైనట్లు ఈడి తన చార్జిషీటులో పేర్కొంది. ఈ కేసులో రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో పాటు ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది.

## ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు మాఫీ

**న్యూఢిల్లీ బ్యూరో :**

దేశంలో ఐదేళ్లలో బడా కార్పొరేట్లకు రూ.10,57,326 కోట్లు మాఫీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి భగవంత్ ఖరడ్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2018-19లో రూ.2,36,265 కోట్లు మాఫీ చేయగా, అందులో రూ.1,29,765 కోట్లు ప్రభుత్వ బ్యాంకులు మాఫీ చేయగా, రూ.15,966 కోట్లు ప్రైవేటు బ్యాంకులు మాఫీ చేశాయి. రూ.3,023 కోట్లు విదేశీ బ్యాంకులు మాఫీ చేశాయి. 2019-20లో రూ.2,34,170 కోట్లు మాఫీ చేయగా, రూ.1,34,189 కోట్లు ప్రభుత్వ, రూ.21,199 కోట్లు ప్రైవేట్, రూ.3,750 కోట్లు విదేశీ బ్యాంకులు మాఫీ చేశాయి.

# విద్యాలయాల్లో కుల వివక్ష వికృత రూపాలు



**ఇంత పెద్ద సంఖ్యలో అట్టడుగు సామాజిక తరగతుల పిల్లలు చదువులు మానేయడం, ఆత్మహత్యల బారిన పడడం దేశ పాలకులను, కొందరు స్వయం ప్రకటిత మేధావులను ఏ మాత్రం చలింపచేయడంలేదు. ఎవరైనా ప్రశ్నిస్తే రెడీమేడ్ సమాధానాలు వుండనే వున్నాయి. 'చదువుల ఒత్తిడి, కుటుంబ సమస్యలు కారణాల'ని చిలక పలుకులు పలుకుతారు. భవిష్యత్‌పై ఎంతో ఆశతో కష్టపడి చేరుకున్న ఐఐటి, ఐఐఎం, కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుండి సర్టిఫికెట్లు లేకుండానే వెనక్కు రావడం, నిర్జీవులుగా తిరిగి రావడం దేశానికి ఎంతో నష్టం. కేవలం తాము పుట్టిన కులం వల్లనే ఈ దుస్థితి రావడం నేడు భారతదేశ విద్యారంగం ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన ఆధునిక సామాజిక వివక్షకు నిదర్శనం.గత ఐదేళ్ళలో దేశంలోని వివిధ ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాల్లో దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన 13,600 మంది విద్యార్థులు అర్ధాంతరంగా చదువులు మానేశారని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి లిఖిత పూర్వకంగా పార్లమెంట్‌కు తెలిపారు. 2019-2021 మధ్య 35,000 మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని మరో కేంద్ర మంత్రి ప్రకటించారు.**

ఇంత పెద్ద సంఖ్యలో అట్టడుగు సామాజిక తరగతుల పిల్లలు చదువులు మానేయడం, ఆత్మహత్యల బారిన పడడం దేశ పాలకులను, కొందరు స్వయం ప్రకటిత మేధావులను ఏ మాత్రం చలింపచేయడంలేదు. కేంద్ర ప్రభుత్వ బిజెపి నాయకులు రానున్న 2024 ఎన్నికల్లో విజయం కోసం వేయాల్సిన ఎత్తులు, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనుసరించాల్సిన జిత్తుల వ్యూహాల్లో మునిగిపోతున్నారు. మోడీ సంకీర్తనలో తీరికలేని కొందరు మేధావులు, అనుంగ మీడియా ఆయన 'ధీరోదాత్త' విజయాలను చరిత్రీకరించడం, కీర్తించడంతోనే సరిపోతున్నది. ఎవరైనా ప్రశ్నిస్తే రెడీమేడ్ సమాధానాలు వుండనే వున్నాయి. 'చదువుల ఒత్తిడి, కుటుంబ సమస్యలు కారణాల'ని చిలక పలుకులు పలుకుతారు. భవిష్యత్‌పై ఎంతో ఆశతో కష్టపడి చేరుకున్న ఐఐటి, ఐఐఎం, కేంద్రీయ విశ్వవిద్యాలయాల నుండి సర్టిఫికెట్లు లేకుండానే వెనక్కు రావడం, నిర్జీవులుగా మారడం దేశానికి ఎంతో నష్టం. కేవలం తాము పుట్టిన కులం వల్లనే ఈ దుస్థితి రావడం నేడు భారతదేశ విద్యారంగం ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన ఒకేవలం విద్యాలయాల్లోనే కాదు. ఉద్యోగాలు, నివాసాలు, వ్యాపారాలు అక్కడ ఇక్కడేమిటి? అన్ని చోట్లా సాంఘిక వివక్ష కొత్తరూపాల్లో అనేక వెర్రితలలు వేస్తున్నది. లక్షలాది మందికి విజ్ఞానాన్ని, వేలాది మందికి జీవించే హక్కును హరించి వేస్తున్నది. ప్రపంచీకరణ, అది సృష్టించిన వ్యాపార సంస్కృతి, విదేశీ ఉద్యోగాలు, ఇంగ్లీషు విద్య లాంటివి దేశంలోని సామాజిక సమస్యలన్నిటికీ పరిష్కారమని భావించే కొందరు బుద్ధిజీవుల ఆలోచన ఎంత అల్పమైందో ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. కుల దురహంకార హత్యలనేవి భూస్వామ్య అవశేషాల జబ్బు మాత్రమే కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే డబ్బులో కూడా ఈ జబ్బు ఉంటుందని, అది ప్రాంతాలకు పరిమితమైంది కాదని దాని మూలాలు మన వెయ్యి పడగల కుల విష నాగులో ఉన్నాయని పదేపదే నిర్ధారణ అవుతున్నది.

## ఉన్నత విద్యాలయాల్లో డ్రాపౌట్లు ఎందుకు ?

చదువులు మధ్యలోనే మానేయడం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీల్లోనే కాదు. ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో కూడా కొనసాగడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పార్లమెంట్‌లో బిఎస్‌పికి చెందిన రితేష్ పాండే అడిగిన ప్రశ్నకు విద్యాశాఖ సహాయ మంత్రి సమాధానం చెబుతూ ఎస్.సి. ఎస్.టి, ఒబిసి లకు చెందిన 13,626 మంది విద్యార్థులు గత ఐదేళ్ళలో చదువులు అర్ధంతరంగా మానేశారన్నారు. వీరిలో ఒబిసీలు 6,825, ఎస్సిలు 3,680, ఎస్టిలు 3,121 మంది ఉన్నారు. 2019లో 10,335 మంది, 2020లో 12,526 మంది, 2021లో 13,089 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖా మంత్రి పార్లమెంట్‌కు చెప్పారు. ఇందులో అత్యధికం ఒబిసి, ఎస్సి, ఎస్టి విద్యార్థులు. హిందూ బంధువులారా ఐక్యం కండి అని మన దేశ విశ్వగురువు మొదలుకొని దేశ పాలకులు, (అ)ధర్మ పరిరక్షకులు ఘోషిస్తున్న కాలంలోనే అట్టడుగు కులాలకు చెందిన వేలమంది చదువులకు, జీవితాలకు దూరమయ్యారు.విజ్ఞానం పెరిగే కొద్దీ అజ్ఞానం, అసమానత దూరం కావాలి. కాని భారతదేశంలో పాలక పార్టీలు ఎన్నికల ప్రయోజనాల కోసం ఒకవైపు సంపన్న ఉన్నత వర్గాలను చేరదీసి పాత కాలం నాటి అనాగరిక, సాంఘిక వివక్ష రూపాలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు అట్టడుగు వర్గాల ఓట్ల కోసం అనివార్యంగా కొన్ని రాయితీలను అమలు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో అంతిమ విజేతలు ఉన్నత వర్గాల వారే. అందుకే రాజ్యాంగంలోని 17వ ఆర్టికల్‌లో 74 ఏళ్ళ క్రితం నిషేధించబడిన కుల వివక్ష నేటికీ కొనసాగుతూ మరింత ఉధృతమౌతున్నది. తరతరాలుగా ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు గురైన కులాలు, జాతులకు కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించకుండా సమాజ పురోగమనం సాధ్యం కాదని జాతీయోద్యమం గుర్తించింది. అందుకు అనుగుణంగా కొన్ని విధానాలను రూపొందించింది. అనేకమంది సంఘ సంస్కర్తలు తమ జీవితాన్నే ధారపోసి అభ్యుదయ, ప్రజాతంత్ర భావాల విస్తరణకు కృషి చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం నుండి%ొా% కులవివక్ష, ఆర్థిక దోపిడీలకు వ్యతిరేకంగా క్రియాశీలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించింది. వీటన్నిటి ఫలితంగా మన రాజ్యాంగంలో రిజర్వేషన్ సదుపాయం కల్పించబడింది. దీన్ని సహించ లేని శక్తులు నాడు కొన్ని ఉన్నాయి. నేడు ఆ శక్తుల ప్రతినిధులు దేశ అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. రిజర్వేషన్ల మీద, వాటికి అండగా ఉన్న రాజ్యాంగం మీద దాడిని ఎక్కుపెట్టారు. రాజ్యాంగాన్ని మార్చేయాలని ప్రయత్నిస్తున్నారు. అందుకు అనుగుణంగా భావజాలాన్ని సృష్టిస్తున్నారు. ఈ భావజాలం తలకెక్కిన విద్యార్థులు, ప్రొఫెసర్లు రిజర్వేషన్ వల్ల విద్యావకాశాలు పొందిన విద్యార్థుల మీద తీవ్రమైన మానసిక వేధింపులు, అవమానాలకు పాల్పడుతున్నారు. తరగతి గది మొదలు, లైబ్రరీ, ఆటస్థలం, హాస్టల్ ఇలా ప్రతి చోటా ఈ వేధింపులు కొనసాగుతున్నాయి. మెరిట్ (ప్రతిభ)కు పాడెగట్టిన విద్యార్థులుగా, ఫ్రీ ఫుడ్ స్టూడెంట్లుగా%ొా% ఇలా రకరకాల పేర్లతో కింది వర్గాల విద్యార్థులు నిత్యం అవమానించబడుతున్నారు. అనేక యూనివర్శిటీలలో మెస్ హాళ్లలో నాన్ వెజిటేరియన్ విద్యార్థులను ప్రత్యేకంగా కూర్చోబెట్టడం, వారు ఉపయో గించే ప్లేట్లు, గ్లాసులు వేరుగా ఉంచడం లాంటి వికృత చేష్టలు పెరిగి పోతున్నాయి. రిజర్వేషన్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందకుండా లేదా ఉత్తీర్ణత సాధించకుండా ప్రొఫెసర్లు అడ్డుకుంటున్న సంఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. పిహెచ్‌డి లు చేయడానికి అనేక ఆటంకాలు కల్పి స్తున్నారు. ఈ ఒత్తిళ్ళను తట్టుకోలేని విద్యార్థులు చదు వులను మధ్యలోనే మానేయడం లేదా ఆత్మహత్యలు చేసు కోవడం జరుగుతున్నది. వీటన్నింటికి మూలం పాలక పార్టీలు తమ ఎన్నికల ప్రయోజనాల కోసం పెంచి పోషిస్తున్న కుల, మత రాజకీయాలు. ప్రధాని మొదలు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మత క్రతువులు, కుల సభలకు ముఖ్య అతిథులుగా హాజరై కులాల మధ్య చిచ్చును రగిలిస్తున్నారు. వీటి ప్రభావం విద్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తున్నది.పసి వయసులోనే దిగువ కులాల పట్ల చులకన భావాన్ని కలిగించడానికి పాఠ్యపుస్తకాల ద్వారా ప్రయత్నిస్తున్నారు. కేంద్రీయ పాఠశాలల ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో అడిగిన ప్రశ్న, జవాబు చూడండి. 'దళిత్ అంటే అర్థం ఏమిటి?' దీనికి సమాధానాలు విదేశీయులు, అంటరానివారు, మధ్యతరగతి వారు, పై తరగతివారు. అంటరానితనం నేరం అని 1955లో చేసుకున్న చట్టానికి విరుద్ధంగా ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్న వారిని శిక్షించాల్సిన ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే ఉదాసీనంగా ఉంటున్నాయి. ఈ 'హిందూ బంధువులు' భవిష్యత్ తరాలకు ఏమి నేర్పదలుచుకున్నారు? విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష ఎలా, ఎన్ని రూపాల్లో కొనసాగుతుందో ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ఎన్. సుకుమార్ దేశవ్యాప్తంగా కేంద్ర మరియు రాష్ట్ర యూనివర్శిటీలలో చదువుతున్న 600 మంది దళిత కులాలకు చెందిన విద్యార్థుల ఇంటర్వ్యూలతో రాసిన 'క్యాస్ట్ డిస్క్రిమినేషన్ అండ్ ఎక్స్‌క్లూజివ్ ఇన్ ఇండియన్ యూనివర్శిటీస్, ఎ క్రిటికల్ రిఫ్లెక్షన్' అనే పుస్తకంలో కుల వివక్ష రూపాలను వివరించారు.

## అధ్యాపక నియామకాల్లోనూ వివక్ష

వంద శాతం ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఐఐటి, ఐఐఎం, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, యూనివర్శిటీలలో ఎస్.సి అధ్యాపకులు 15 శాతం, ఎస్.టి 7.5 శాతం, ఒబిసి వారు 27 శాతం ఉండాలని 2008లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కానీ ఆచరణలో ఇది ఘోరంగా ఉల్లంఘించబడుతున్నది. ఉదా: ఢిల్లీ లోని ఐఐటిలో 27 డిపార్ట్‌మెంట్లు వుండగా 14 విభాగాలలో ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన ఒక్క ఫ్యాకల్టీ లేరు. 24 డిపార్ట్‌మెంట్లలో ఎస్సి, 15 డిపార్ట్‌మెంట్లలో ఎస్టి, 9 డిపార్ట్‌మెంట్లలో ఒబిసి గ్రూపులకు చెందిన ఫ్యాకల్టీ లేరు. దేశ రాజధాని లోని విద్యాలయంలోనే ఈ పరిస్థితి వుంటే మిగిలిన యూనివర్శిటీలలో దిగువ కులాలకు చెందిన అధ్యాపక నియామకాలు ఎలా ఉంటాయో ఊహించవచ్చు. ఎస్సి, ఎస్టి విద్యార్థులు చదువులు మానేయడానికి, ఆత్మహత్యలు చేసుకోవడానికి ఈ అధ్యాపకులు లేకపోవడానికి ప్రత్యక్ష సంబంధం ఉంది.

## కుల, మత రాజకీయాలు-సాంఘిక అసమానతలు

సాంఘిక సమానత అనే భావం మత రాజకీయాలకు పూర్తిగా వ్యతిరేకమైంది. రంగును బట్టి, వృత్తిని బట్టి వివక్ష రూపాలు వుండాలని సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు ఈ మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ధర్మ పరిరక్షకుల అవతారం ఎత్తిన కొద్దిమంది ప్రవచనకారులు తమ వాగ్ధాటితో కుల అసమానతలు పెంచి పోషిస్తున్నారు. అనేక పట్టణాల్లో 'పలానా కులం వారికి మాత్రమే ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అనే బోర్డులు బహిరంగంగా ప్రదర్శించడం వెనుక ఈ శక్తుల పాత్ర ఉంది. కులం వాసన లేని దేశాలు కూడా కుల వివక్షకు వ్యతిరేకంగా చట్టాలు చేసే స్థాయికి మన దేశ కుల వ్యవస్థ దుర్గంధం చేరింది. ఆధునిక జీవితానికి ఇంగ్లీషు విద్య తప్పనిసరి అని చెబుతున్న పాలకులు, వారి వంధిమాగధులు ఆధునిక వేషాలు వేసుకున్న అనేకమందిలో కుల భావాలు, కుల వివక్ష పాటించే పద్ధతులు ఎందుకు ఉన్నాయో చెప్పాలి. విద్యాలయాల్లో సంఘటిత విద్యార్థి ఉద్యమాలను, ప్రజాస్వామిక వాతావరణాన్ని పాలక పార్టీలు బలహీనం చేసి, తాతల కాలం నాటి తిరోగామి భావాల కేంద్రాలుగా మార్చేందుకు%ొా%భావిభారత పౌరులను మాదక ద్రవ్యాలకు బానిసలుగా తయారుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వామపక్ష విద్యార్థి ఉద్యమం బలంగా ఉన్న చోటే సామాజిక వివక్ష వ్యతిరేక వాతావరణం బలంగా ఉంది. అలాంటి విద్యార్థి ఉద్యమాలను ప్రోత్సహించడం నేటి ప్రజాతంత్ర వాదులందరి కర్తవ్యం.

# మాయమైపోతున్నారు..

### దేశంలో 47 వేల

### మంది చిన్నారుల అదృశ్యం

### వారిలో 71 శాతం మంది





బాలికలేబేటీ బచావో..బేటీ పడావో అంటున్న మోడీ పాలనలో మాయమైపోతున్నారు. కనీసం వారు ఎక్కడ ఉన్నారు..ఎలా ఉన్నారు. అసలు ప్రాణాలతో బతికే ఉన్నారా..లేదో తెలియక తలిదండ్రులు లోలోన కుమిలిపోతున్నారు. తాజాగా ఎన్సీఆర్బీ విడుదల చేసిన నివేదికల్ని పరిశీలిస్తే..ఆ కుటుంబాలు ఎంతగా ఆవేదన చెందుతున్నాయో స్పష్టమవుతోంది.న్యూఢిల్లీ : దేశంలో 2018 తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్‌బీ) తాజా నివేదిక ప్రకారం 47 వేల మంది చిన్నారుల ఆచూకీ తెలియడం లేదు. వారిలో 71.4 శాతం మంది మైనర్ బాలికలేనని ఆ నివేదిక తెలిపింది. కనిపించకుండా పోయిన బాలబాలికల సంఖ్య 2022తో కలిపి ఐదు సంవత్సరాల కాలంలో బాగా పెరిగింది. 2021తో పోలిస్తే 2022లో వీరి సంఖ్య 7.5 శాతం పెరిగింది. 2020లో కంటే 2021లో 30.8 శాతం పెరిగింది. అయితే 2019తో పోలిస్తే 2020లో 19.8 శాతం తగ్గింది. కానీ 2018లో కంటే 2019లో 8.9 శాతం, 2017తో పోలిస్తే 2018లో 5.6 శాతం పెరిగింది. ఆచూకీ తెలియకుండా పోయిన చిన్నారులలో ఆయా రాష్ట్రాల అధికారులు కొందరి ఆచూకీ తెలుసుకున్నప్పటికీ గణాంకాలలో తేడా మాత్రం అధికంగానే ఉంది. భారత్‌లో జరిగిన నేరాలపై ఎన్సీఆర్బీ ఈ నెల 3న తన వార్షిక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం గత సంవత్సరంలో 20,380 మంది బాలురు, 62,946 మంది బాలికలు, 24 మంది ట్రాన్స్‌జెండర్లు (మొత్తం 83,350 మంది) కనిపించకుండా పోయారు. మొత్తంమీద 20,254 మంది బాలురు, 60,281 మంది బాలికలు, 26 మంది ట్రాన్స్‌జెండర్ల (మొత్తం 80,561 మంది) ఆచూకీ లభించింది. ఆచూకీ తెలియకుండా పోయిన చిన్నారులకు సంబంధించి పాటిస్తున్న ప్రామాణిక నిబంధనల ప్రకారం%ొా%మైనర్ బాలుడు లేదా బాలిక కన్పించడం లేదన్న సమాచారం అందుకున్న తర్వాత పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, నిర్ధారించుకుంటారు. ఐపీసీ సెక్షన్ 363 (కిడ్నాప్) కింద కేసు నమోదు చేస్తారు. 2022లో కిడ్నాప్‌కు గురైన 76,069 మంది పిల్లల్లో 62,099 మంది బాలికలే. కిడ్నాప్‌కు గురైన వారిలో (ఐదు సంవత్సరాలలో కలిపి) 51,100 మంది మైనర్ల ఆచూకీ తెలియలేదు. వీరిలో 40,219 మంది అంటే 78.7 శాతం మంది బాలికలు. కన్పించకుండా పోయిన పిల్లల కేసుల్ని కిడ్నాపింగ్ కేసుల కేటగిరీలో చేరుస్తారు. ఈ కేటగిరీ కింద 2020లో 29,364, 2019లో 29,243, 2018లో 24,429 కేసులు నమోదయ్యాయి. అదృశ్యమైపోయిన చిన్నారుల విషయంలో మరింత దృష్టి సారించాలని ఢిల్లీ మాజీ పోలీస్ కమిషనర్ ఎస్ఎన్ శ్రీవాత్సవ చెప్పారు. వీధుల్లో తిరిగే చిన్నారులు కిడ్నాపర్లకు లక్ష్యంగా మారుతున్నారని, వారిని అపహరించి విక్రయించడమో, వ్యభిచారంలోకి దించడమో లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వాడుకోవడమో జరుగుతోందని తెలిపారు. ఆచూకీ తెలియని చిన్నారులను వెతికి పట్టుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కన్పించకుండా పోయిన చిన్నారుల ఆచూకీని కనిపెట్టడంలో విజయం సాధించిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని అన్నారు. కాగా ఇలాంటి కేసుల విచారణలో తొలి 24 గంటలే కీలకమని స్వచ్ఛంద సంస్థ శక్తి వాహినిలో పని చేస్తున్న సామాజిక కార్యకర్త రిషి కాంత్ చెప్పారు. అదృశ్యమవుతున్న చిన్నారుల సంఖ్య పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అధికంగా ఉంది. గత సంవత్సరం బెంగాల్‌లో అత్యధికంగా 12,455 మంది ఆచూకీ తెలియకుండా పోగా 11,352 మంది చిన్నారులతో మధ్యప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. 2021, 2020, 2019, 2018 సంవత్సరాలలో మాత్రం మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా బెంగాల్ ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. 2022లో కనిపించకుండా పోయిన వారిలో ఇప్పటి వరకూ ఆచూకీ దొరకని చిన్నారుల సంఖ్య విషయంలో కూడా పశ్చిమబెంగాల్ తొలి స్థానంలో, మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి. బీహార్, ఢిల్లీ రాష్ట్రాలలో కూడా అదృశ్యమైన పిల్లల సంఖ్య ఎక్కువగానే ఉంది.

# వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి

**ఉండి(పగో):**

ఉండిలో రెండో రోజు అంగన్వాడీల సమ్మె కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హసీనా బేగం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా అధికంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అంగన్వాడీలకు పై పరివారం విపరీతంగా పెంచేసాడని ఫేస్ యాప్ తీసుకురావడం వలన సర్వర్లు పనిచేయకపోవడంతో అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆమె గుర్తు చేశారు. వేతనంతో కూడిన మెడికల్ సెలవులను ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చే వరకు తమ ఉద్యమాన్ని వీడేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్, నాయకులు మోపిదేవి రాము, సేనాపతి శ్రీనివాస్ మద్దతుగా పాల్గొన్నారు.



# బతుకమ్మ చీరల బకాయిలు రూ. 200 కోట్లు..

## ఆందోళనలో నేతన్నలు



హైదరాబాద్ :

బతుకమ్మ పండుగ సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరలకు సంబంధించి కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి. వాటిని తయారుచేసిన సిరిసిల్ల నేత కార్మికులకు దాదాపు రూ. 200 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. అంతేకాదు 2022, 2023 సంవత్సరాలకు సంబంధించి నూలు సబ్సిడీ కింద ఇవ్వాల్సిన రూ. 20 కోట్లు కూడా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో బకాయిలు చెల్లింపులు ఉంటాయో? లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు, వచ్చే ఏడాది బతుకమ్మ చీరల పంపిణీ ఉంటుందా? అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు రాజకీయాలకు అతీతంగా ఆలోచించి తమకు రావాల్సిన బకాయిలు చెల్లించడంతోపాటు వచ్చే ఏడాది చీరల ఆర్డర్ కూడా తమకే ఇవ్వాలని కోరుతున్నారు. స్కూల్ యూనిఫామ్ ఆర్డర్లు కూడా గత ప్రభుత్వం తమకే ఇచ్చిందని, ఈసారీ తమకే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గాజాలోని సొరంగాల్లోకి సముద్రపునీటిని పంపుతోన్న ఇజ్రాయిల్



వాషింగ్టన్ :

ఇజ్రాయిల్ సైన్యం గాజాలోని హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటిని పంపింగ్ చేయడం ప్రారంభించింది. అమెరికాకు చెందిన ఓ అధికారి పేర్కొన్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ మంగళవారం పేర్కొంది. ఈ ప్రక్రియకు కొన్ని వారాలు పట్టవచ్చని తెలిపింది. గాజాలోని పలు సొరంగాల్లో హమాస్ బందీలు, ఆయుధాలను దాచిపెడుతోందని ఇజ్రాయిల్ ఆరోపిస్తోన్న సంగతి తెలి సిందే. సముద్రపు నీటిని పంపింగ్ చేయడంతో ఆ సొరంగాలను ధ్వంసం చేయవచ్చని కొంతమంది బైడెన్ పరిపాలనా అధికారు లు తెలిపారు. అయితే సముద్రపు నీరు గాజా మంచినీటి సరఫరాకు ప్రమాదం కలిగిస్తుందని పలువురు అధికారులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తాపత్రిక నివేదించింది. ఈ నివేదికపై ఇజ్రాయిల్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి స్పందించలేదు.

# డ్రగ్స్ ముఠాలను సహించేది లేదు : హైదరాబాద్ నూతన సీపీ హెచ్చరిక

తెలంగాణ :

డ్రగ్స్ ముఠాలను సహించేది లేదని.. వారిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ నూతన సీపీగా బుధవారం శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో విధులు నిర్వహించడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలని చెప్పారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ మూలాలుంటే సహించేది లేదని హెచ్చరించారు. దీనిపై సినీ రంగానికి చెందిన పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. చట్టాన్ని గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. అధికారులు, సిబ్బంది సహకారంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు కఋషి చేస్తామని సీపీ అన్నారు.

# ముప్పు గజాలకే కాదు..

అనేక జీవజాతులు అంతరించి పోతున్నాయి. కొన్ని అత్యంత వేగంగా కనుమరుగవుతున్నాయి. మూడేళ్ల క్రితం ఆఫ్రికాలో అకస్మాత్తుగా డజన్లకొద్దీ ఏనుగులు చనిపోయాయి. ఆఫ్రికన్ సవన్నా ఏనుగులు అకస్మాత్తుగా చనిపోవడం అంతర్జాతీయంగా ఆందోళన కలిగించింది. విపరీతమైన వేడితో అస్పష్టమైన బ్యాక్టీరియా బారిన పడినట్లు ప్రాథమిక పరిశోధనల్లో వెల్లడైంది. కానీ అది నిర్ధారణగా పరిగణించబడలేదు. ఇటీవల ఆ మిస్టరీకి తెరపడి, ఆందోళనకరమైన ఫలితాలు తెలిశాయి. ఈ ప్రభావం మరిన్ని జాతులను అంతమొందించే పరిస్థితులు ఎదురవబోతున్నాయని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు.



## జగానికీను..!

వాయువ్య జింబాబ్వేలో 2020 ఆగస్టు నుండి నవంబర్ మధ్య కాలంలో 35 ఏనుగులు, దాని పొరుగునే ఉన్న బోట్స్వానాలో, అదే సంవత్సరం 350 ఏనుగులు హఠాత్తుగా చనిపోయాయి. దాదాపు ఇరవైమైళ్ళ పరిధిలోనే ఈ విపత్తు జరిగింది. ఈ సామూహిక మరణాలను శాస్త్రవేత్తలు 'పరిరక్షణ విపత్తు'గా అభివర్ణించారు. మరణించిన ఏనుగుల్లో పదిహేను మతదేహాలను పరిశీలించారు. బోట్స్వానా ఏనుగుల మరణానికి సైనోబ్యాక్టీరియా కారణమని నిర్ధారణ అయ్యింది. కానీ జింబాబ్వే ఏనుగుల విషయంలో పాశ్చురెల్లా మల్టోసిడా అయితే కాదుగానీ, అలాంటిదే ఉందని అధ్యయనకర్త రోసెన్ చెప్పారు. ఆరు మృతదేహాల నమూనాలలో బ్యాక్టీరియాపై జన్యు విశ్లేషణ, ఐసోలేషన్ ప్రక్రియలను చేశారు. ఎట్టకేలకు 'బిస్‌గార్డ్ టాక్సన్ 45' అనే బ్యాక్టీరియా ఉందని నిర్ధారణ అయింది. మిగిలిన తొమ్మిది ఏనుగుల నుండి వచ్చిన నమూనాలో ఈ బ్యాక్టీరియా లేదు. ఆ మృతదేహాలు బాగా కుళ్ళిపోయాయి. దాంతో వేరే ల్యాబ్‌లకు పంపి, అధ్యయనం చేసే అవకాశం లేకపోయింది. విక్టోరియా ఫాల్స్ వైల్డ్‌లైఫ్ ట్రస్ట్, దక్షిణాఫ్రికా శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలు జరిపారు. 'ఏనుగులు అత్యంత స్నేహశీలి స్వభావం కలిగి ఉంటాయి. దానితోపాటు కరువు, అంటువ్యాధుల వంటి విపరీత వాతావరణ పరిస్థితులు ఈ బ్యాక్టీరియా వ్యాప్తి చెందేందుకు కారణమయ్యి ఉండవచ్చు' అని వైరాలజీ హెడ్ ఫాల్కో స్టెయిన్‌బాచ్, యుకె యానిమల్ అండ్ ప్లాంట్ హెల్త్ ఏజెన్సీ, సర్రే విశ్వవిద్యాలయంలో వెటర్నరీ ఇమ్యునాలజీ ప్రొఫెసర్ తెలిపారు. 'అతి క్లిష్టమైన పరిస్థితుల్లో ఇవి మరణించాయి. విపరీతమైన బాధను అనుభవించాయి. ఇలానే చాలా జంతువులు చనిపోతున్నాయి. మున్ముందు చాలా జాతులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. మానవులతో సహా అతి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవలసిన తరుణం ఏర్పడనుంది' అంటున్నారు అధ్యయన రచయిత, జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్ వైల్డ్‌లైఫ్ ట్రస్ట్ పశువైద్యులు డాక్టర్ క్రిస్ ఫోగిన్. శాస్త్రవేత్తల బృందం బ్యాక్టీరియా ఐసోలేషన్, జన్యు విశ్లేషణ అధ్యయనాల ద్వారా 'బిస్‌గార్డ్ టాక్సన్ 45' బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించింది. ఈ బ్యాక్టీరియా రక్తంలో ప్రవేశించి, రక్తాన్ని విషపూరితం చేస్తుంది. జ్వరం, శ్వాస తీసుకో వడంలో విపరీతమైన ఇబ్బంది, లోబిపి, అతి వేగంగా గుండె కొట్టుకోవడం, మానసిక గందరగోళం వంటి లక్షణాలు ఎదురవు తాయి. అవయవ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. చివరకు మరణానికి దారితీస్తుంది. డబ్ల్యుహెచ్ఓ, మరికొన్ని సంస్థలు, శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలు ఎప్పటికప్పుడు విశ్వం క్లిష్ట పరిస్థితులను మనకు విశదపరుస్తూనే ఉన్నారు. ప్రత్యక్షంగానో పరోక్షంగానో మానవ తప్పిదాలే ఈ పరిస్థితులకు కారణమని మనకు అర్థమయ్యేలా చెబుతూనే ఉన్నారు. ఇకనైనా ప్రతి ఒక్కరూ పర్యావరణ కర్తలుగా విధి నిర్వహణలో పాలుపంచుకుంటారని ఆశిద్దాం.

# డిజిటల్ అక్షరాస్యత.. అభ్యున్నతికి ఆవశ్యం..

'అక్షరంబు తల్లి యఖిలవిద్యల కెన్న/ నక్షరంబు లోకరక్షకంబు/ అక్షరంబులేని యబలున కెందును/ భిక్ష పుట్టబోదు ఫృథ్విలోన' అని ఒక చాటువు చెబుతుంది. జీవన వికాసానికి, పరిపూర్ణతకు అక్షరం ఓ గీటురాయి. అక్షరాస్యత మానవ ప్రగతికి దిక్సూచి. 'మనిషి జీవించడానికి ఆహారం ఎంత అవసరమో.. మానవ ప్రగతికి చదువు కూడా అంతే అవసరం' అని యునెస్కో నిర్వచించింది. ఏ దేశమైనా, రాష్ట్రమైనా ప్రగతిపథంలో ఉందంటే అక్కడి అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన అంశాలలో ప్రధానమైనది అక్షరాస్యత. 'ఒక సంస్కృతిని నాశనం చేయడానికి పుస్తకాలను కాల్చే పనిలేదు.. జనాన్ని చదవకుండా చూడండి చాలు' అంటాడు అమెరికన్ రచయిత రే బ్రాడ్బరీ. ఏ దేశాభివృద్ధి అయినా ఆ దేశ ప్రజల అక్షరాస్యతపైనే ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడంతా టెక్నాలజీ కాలం. రోజువారీ జీవితంలో డిజిటల్ అవసరాలు కూడా కలగలిసిపోయాయి. కంప్యూటర్లు మానవ జీవితంలో ముఖ్య భాగమయ్యాయి. ఈ క్రమంలో 'కంప్యూటర్ అక్షరాస్యత' అవసరం పెరిగింది. డిసెంబర్ 2వ తేదీ 'కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం.

అంతర్జాతీయ పాఠశాలల నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కంప్యూటర్ అక్షరాస్యత అంటే– కంప్యూటర్లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించగల జ్ఞానం, సామర్థ్యం. అంతేకాదు, కంప్యూటర్ ప్రోగ్రామ్‌లు, అప్లికేషన్‌లను ఉపయోగించగల నైపుణ్యం కూడా కంప్యూటర్ అక్షరాస్యతా స్థాయిని సూచిస్తుంది. కంప్యూటర్ అక్షరాస్యత అంటే కంప్యూటర్‌లను ఎలా ఉపయోగించాలో అర్థం చేసుకోవడం మాత్రమే కాదు. ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్‌లతో సహా అన్నిరకాల సాంకేతిక పరికరాలతో ఎంతో కొంత పరిచయం వుండటం.

డిజిటల్ అక్షరాస్యత.. అభ్యున్నతికి ఆవశ్యం..ప్రోత్సాహం అవసరం..

కంప్యూటర్లు ప్రపంచాన్ని మార్చేశాయి. ఒకే సమయంలో అనేక మందితో కమ్యూనికేట్ చేయడం సాధ్యమైంది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ స్మార్ట్‌ఫోన్.. ఒక అవయవంలా మనతోనే వుంటోంది. మనం సాంకేతికతపై ఎంతగా ఆధారపడుతున్నామో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఇప్పటితరం పూర్తిగా డిజిటల్ సాంకేతికతే లోకంగా బతికేస్తున్నారు. అదే సమయంలో పట్టణాలకు, పల్లెలకు, చదువుకున్నవారికి, చదువుకోనివారికి మధ్య అంతరం చాలానే వుంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి, ప్రపంచ వ్యాప్తంగా బాలబాలికలు, మహిళల్లో డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది డిసెంబర్ 2వ తేదీని 'కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం'గా పాటిస్తున్నారు. 2001లో ఎన్ఐఐటి అనే భారతీయ సంస్థ దీనిని ప్రారంభించింది. ప్రపంచంలోని కంప్యూటర్ వినియోగదారుల్లో పురుషులే ఎక్కువగా వున్నారని వెల్లడైన ఒక అధ్యయనానికి ప్రతిస్పందనగా ఎన్ఐఐటి ఈ దినాన్ని ఏర్పాటు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా వెనుకబడిన తరగతులలో అవగాహన కల్పించడం, మహిళలు, పిల్లల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంచడం దీని లక్ష్యం.

## పెరిగిన అంతర్జాల ఆవశ్యకత..

ప్రపంచం డిజిటల్ భవిష్యత్తు వైపు కదులుతున్నప్పటికీ, సమాజంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ కంప్యూటర్లు, ఇంటర్నెట్‌కు దూరంగానే ఉన్నాయి. చైనా, జపాన్ వంటి దేశాలు 6జి వైపు అడుగులు వేస్తోంటే, మనం ఇంకా 4జీ తోనే కుస్తీ పడుతున్నాం. 5జీ వచ్చేసింది అని చెబుతున్నా.. 4జీ కూడా సరిగా రాని గ్రామాలు అనేకం మన దేశంలో వున్నాయి. నేటికీ కోట్లాది మంది ప్రజలు కనీసం వారి పేరు చదవటం, రాయడం చేయలేని పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. మరోవైపు సాంకేతిక విజ్ఞానం దూసుకుపోతూనే వుంది. కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పుడు సాంకేతికత తాకని రంగమంటూ లేదు. రోజువారీ పనులు కూడా ఈ సాంకేతికతతో ముడిపడిపోయాయి. చదువులోనూ, ఉద్యోగాల్లోనూ మార్పులొచ్చాయి. కంప్యూటర్ అక్షరాస్యత అంతా ఇంటర్నెట్ చుట్టూనే తిరుగుతోంది. ఇదొక సమాచార సముద్రం. ఇందులో నిజాలు, అబద్ధాలు, అపోహలు, అపార్థాలు.. అన్నీ ఉంటాయి. ఏది నమ్మాలి, ఏది నమ్మకూడదు అనే విచక్షణకు కంప్యూటర్ అక్షరాస్యత చాలా ముఖ్యం. దీనిపై సరైన అవగాహన లేక అనేకమంది సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్నారు. అవసరంలేని విషయాలను సెర్చ్ చేయడం, అనవసరమైన లింక్‌లపై క్లిక్ చేయడం వంటివి డిజిటల్ ప్రమాదాలకు తావిస్తున్నాయి. ఈ ప్రమాదాల నుంచి బయట పడాలంటే.. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ అక్షరాస్యత అవసరం. విద్యార్థులు, ఉద్యోగార్థులకైతే కంప్యూటర్ విద్య తప్పనిసరి. '2025 చివరికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు మనుషుల నుంచి యంత్రాల చేతుల్లోకి వెళ్లనున్నాయి. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకురానున్నాయి' అని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అంచనా. దీనికి డిజిటల్ నైపుణ్యం అవసరం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

## ఎలాంటి నైపుణ్యం కావాలి

కంప్యూటర్ అక్షరాస్యత ఎందుకు ముఖ్యమైనదో చెప్పాలంటే– నేడు అధిక శాతం ఉద్యోగాలకు కంప్యూటర్ సామర్థ్యం అవసరమౌతున్నది. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)లో ఉద్యోగాలతో పాటు, కంప్యూటర్ నైపుణ్యం ప్రాథమిక అవసరం అయిన ఇతర ఉద్యోగ రంగాలూ అనేకం ఉన్నాయి. అదనంగా, కంప్యూటర్లు, ఇంటర్నెట్ నేర్చుకోవడం, కమ్యూనికేషన్, వినోదం కోసం అనివార్య సాధనాలుగా మారాయి. వాటిని ఎలా ఉపయోగించాలో బాగా తెలిసిన వ్యక్తులు ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న ఎక్కడి నుండైనా విలువైన ఆన్‌లైన్ వనరులను యాక్సెస్ చేయవచ్చు. మంచి కంప్యూటర్ వినియోగదారులు కూడా వారి సమయంపై ఎక్కువ నియంత్రణను కలిగి ఉంటారు. మంచి టైపింగ్ స్కిల్స్ ఉన్నా, సాఫ్ట్‌వేర్‌ను ఎలా ఉపయోగించాలో తెలిసినా సరిపోతుంది. అలాగే వినియోగదార్లు కూడా ప్రతి విషయాన్ని చేతితో రాయాల్సిన అవసరం లేదు. వీరంతా టైప్ చేసేవారి కంటే వేగంగా డాక్యుమెంట్‌లను సృష్టించగలరు. ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్‌లకు పెరుగుతున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ కంప్యూటర్ అక్షరాస్యత కలిగి ఉండటం చాలా అవసరం. ఉద్యోగ అవకాశాలను విస్తృతం చేయడం, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఉండటం, కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడం, సమస్యలను పరిష్కరించడం వంటి అనేక కారణాల వల్ల కంప్యూటర్ అక్షరాస్యత ముఖ్యమైనదిగా మారింది. సాంకేతిక ప్రపంచం విస్తృతమవుతున్న కొద్దీ కంప్యూటర్ అక్షరాస్యత నైపుణ్యం కూడా అంతే స్థాయిలో అవసర మవుతోంది. బ్లాగ్‌లు రాయడం నుండి ఆన్‌లైన్‌లో బిల్లులు చెల్లించడం వరకు, మనం చేసే ప్రతి పనికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం. కాబట్టి కంప్యూటర్‌ను ఎలా ఉపయోగించాలో నేర్చుకోవడం విద్యార్థులకే కాదు.. వయోజనులకూ అవసరమే. అయితే, ప్రాథమిక అవసరంగా మారిన కంప్యూటర్ విద్యను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుంది. స్కూళ్లు, కాలేజీలు కంప్యూటర్ ల్యాబ్‌లతో పాటు ప్రభుత్వ ఆఫీసులన్నీ మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్.. విండోస్‌తోనే నిండిపోయి వున్నాయి. వేలాది రూపాయలు వెచ్చించి, ఈ సాఫ్ట్‌వేర్లు కొనలేని సాధారణ ప్రజలకు, పేద విద్యార్థులకు ఈ సాంకేతికత అందని ద్రాక్షయే. అంతేకాదు.. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వినియోగదారులలో పురుషులే ఎక్కువని, మహిళలు, పిల్లలు చాలా తక్కువ సంఖ్యలో వున్నారని ఒక సర్వే వెల్లడించింది. భారత్‌లో 53.9 శాతం మహిళలకు మొబైల్ ఫోన్లు ఉన్నప్పటికీ.. డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నవారు 22.2 శాతం మాత్రమేనని దేశవ్యాప్తంగా చేపట్టిన పలు సర్వేలు చెబుతున్నాయి. దాదాపు 140 కోట్ల మంది జనాభా వున్న భారత్‌లో ప్రస్తుతం 64.6 కోట్ల మంది మాత్రమే ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. కంప్యూటర్లను, ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవాలంటే.. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక విద్య, డిజిటల్ అక్షరాస్యత అవసరం. లైనక్స్ వంటి ఉచిత ఆపరేటింగ్ సిస్టమ్‌లు, ఉచిత సాఫ్ట్‌వేర్‌లను ప్రభుత్వాలు ప్రోత్సహించడం లేదు.

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా

CINEMA


# హైదరాబాద్‌లో షూటింగుల సందడి


నాగార్జున హీరోగా, ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్న 'నా సామిరంగా' సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ ఇద్దరి కాంబినేషన్లో ప్రస్తుతం షూట్ చేస్తున్నారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న 'గుంటూరు కారం' సినిమా కూడా హైద్రాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్ మీద నిర్మితమవుతున్న ఈ సినిమాలో శ్రీ లీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం, పబ్లో కొన్ని షాట్స్ చిత్రీకరించగా మంగళవారం కూడా అదే సాంగ్‌కి సంబంధించి సిటీలోని కొన్ని ప్రాంతాల్లో షూటింగ్ చేస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' సినిమా షూటింగ్, రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుగుతోంది. రష్మిక హీరోయిన్‌గా వస్తున్న 'గర్ల్ ఫ్రెండ్' సినిమా షూటింగ్ కూడా ప్రస్తుతం హైదరాబాదులో జరుగుతోంది.

# మీ సినిమాలో నాకూ అవకాశమివ్వండి!

'రిషభ్‌శెట్టి, హెూంబాలే ఫిల్మ్స్ కాంబినేషన్‌లో 'కాంతారా : చాప్టర్-1' కోసం ఆడిషన్స్ జరుగుతున్నాయని నాకు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావాలని నాకు ఆశగా ఉంది. ఇటీవల విడుదలైన నా చిత్రం 'మంగళవారం'లో నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వచ్చాయి. మీరు కాస్త సమయం వెచ్చించి నేను నటించిన సినిమా చూస్తే, మీకు కృతజ్ఞతలు చెప్పుకొంటాను. ఈ ప్రాజెక్ట్ కోసం ఆడిషన్ ఇవ్వడానికి ఏం చేయాలో దయచేసి చెప్పండి. నా పేరు రీపోస్ట్ చేస్తూ సహకరించే అభిమానులకు నా ధన్యవాదాలు' అని పాయల్ రాజ్‌పుత్ ట్విట్టర్ వేదికగా 'కాంతార : చాప్టర్-1' చిత్ర బృందాన్ని కోరారు.





# 19న 'హను-మాన్' థియేట్రికల్ ట్రైలర్ విడుదల

హను-మాన్ ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ, అలాగే ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఫస్ట్ ఇన్స్టాల్ మెంట్. అన్ని మాధ్యమాల్లో వైరల్‌గా మారిన టీజర్‌తో సినిమాకు నేషనల్ లెవల్ క్రేజ్ ఏర్పడింది. మేకర్స్ ఇప్పటివరకు విడుదల చేసిన మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది.

ఆల్బమ్‌లో డిఫరెంట్ స్టయిల్ పాటలు వున్నాయి. తేజ సజ్జ నటించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌కి సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. 'హను-మాన్' ట్రైలర్‌ను డిసెంబర్ 19న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.

ట్రైలర్ పోస్టర్ హీరో కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపించారు, అతని వెనుక భారీ హనుమాన్ విగ్రహం ఉంది. హను-మాన్ జనవరి 12, 2024న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్ వరల్డ్ విడుదల కానుంది.





# అడివి శేష్, శ్రుతి హాసన్ కాంబినేషన్‌లో మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా

సూపర్ స్టార్స్ అడివి శేష్, శ్రుతి హాసన్ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామాలో నటించబోతున్నారని మేకర్స్ మంగళవారం అనౌన్స్ చేశారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్' బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న ఇంకా టైటిల్ రివిల్ చేయని ఈ మ్యాసివ్ ప్రాజెక్ట్ అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది.

ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన ముఖ్యమైన వివరాలు, క్యారెక్టర్ పోస్టర్‌లు, టైటిల్ తో సహా సినిమాకి సంబధించిన కీలకమైన విషయాలని రాబోయే రోజుల్లో ప్రేక్షకులకు పరిచయం చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్‌ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో పుట్టి పెరిగిన షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి' తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్ కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు అధికారికంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్ కు ఆయన దర్శకత్వం వహించారు. "సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం.

# నిత్యమాలధరుడు బాబ్జి గురుస్వామి మృతికి చింతిస్తూ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జగ్గయ్యపేట గ్రామానికి చెందిన నిత్యమాలధరుడు శ్రీశ్రీశ్రీ బాబ్జి గురుస్వామి అకాల మృతి చింతిస్తూ రామన్నపేట మండలానికి చెందిన అయ్యప్ప భక్త బృందం మృతదేహంపై పూలమాల వేసి కన్నీటి నివాళులర్పిస్తూ ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. బాబ్జి గురుస్వామి మృతిని అయ్యప్ప దీక్షాపరులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జీర్ణించుకోలేకపోతున్నారు. దైవ సమానులైన బాబ్జి గురుస్వామి పార్థియాదేహాన్ని చూడడానికి మాల ధారణ లో ఉన్నటువంటి. భక్త బృందం అంత్యక్రియల్లో పాల్గొనలేక పోతున్నామని మనోవేదనతో చింతిస్తున్నారు ప్రతి అయ్యప్ప దీక్షపరుడు బాబ్జి గురు స్వామిని చివరిసారిగా చూడలేని పరిస్థితిలో ఉండి మనోవేదనతో కన్నీటి పర్వతమవుతున్నారు గురు స్వామి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని ప్రతి మాలాదారుడు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారు. వనం భాస్కర్. లవణం ఉపేందర్. వడ్లకొండ లక్ష్మమ్మ నరసింహ. కసిరెడ్డి ఇంద్రారెడ్డి. పాండురంగ చారి పాల్గొన్నారు.

# సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేయాలి

**జనగామ బార అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బుధవారం రోజున హైకోర్టులో జనగామ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీనివాసరావు గారిని కలిసి జనగామ కోర్టుకు రావాల్సిందిగా జనగామ బార్ అసోసియేషన్ తరపున ఆహ్వానించడం జరిగింది. అలాగే జనగామ కు అదనపు జిల్లా కోర్టును, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది. జనగామ జిల్లా న్యాయవాదుల తరఫున జనగామ బార్ ప్రెసిడెంట్ కూరెల్ల శ్రీనివాస్ రెడ్డి , కరెడ్ల రవీందర్ రెడ్డి , శ్రీరామ్ శ్రీనివాస్ , గంగు నాగరాజు శర్మ , గాజుల రవీందర్లు ఆహ్వానించడం జరిగింది.

# కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి తెలంగాణ బిజినెస్ అవార్డ్-2023

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**




వైద్యరంగంలో ఎండోక్రినాలజీ మధుమేహం జనరల్ మెడిసిన్ క్రిటికల్ కేర్ విభాగాల్లో అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అత్యాధునిక వైద్య సేవలుకు కాను తెలంగాణ బిజినెస్ అవార్డ్స్ – 2023 లో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి మోస్ట్ ఇన్నోవేటివ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. హైదరాబాద్ లో ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన అవార్డ్స్ వేడుకలో కావ్య హాస్పిటల్స్ సిఈవో డాక్టర్ కావ్యచంద్ యలమూడి అవార్డు ను అందుకున్నారు.ఈ కార్యక్రమం లో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యల మూడి ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# మానవత దృక్పథం చాటుకుంటున్న శివకుమార్ గౌడ్

**ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం, ఆర్థిక సహాయం చేసిన శివన్న**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో గత కొన్ని రోజుల నుండి కొన్నే గ్రామంలో ఎవరికి ఏ ఆపద ఉన్న ఏ నిరుపేద కుటుంబాల ఇంట్లో ఏ కార్యక్రమం ఉన్న వారికి అండగా నిలుస్తూ ,ఆర్థిక సహాయం, కానుకలు అందిస్తున్న కోడూరు శివకుమార్. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం,కొన్నే గ్రామానికి చెందిన యాటపోశయ్య జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ఆసుపత్రి నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా యాట పోశయ్య ను వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. యాట పోషయ్యకు సర్జరీ నిమిత్తం రక్తం అవసరం ఉందని అక్కడి డాక్టర్లు ,వారి బంధువులు



తెలియజేయడంతో వెంటనే స్పందించి కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే రక్తదానం చేశారు. మానవత దృక్పథం చాటుకున్న శివకుమార్ కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ విషయం తెలిసిన కొన్నే గ్రామస్తులు శివకుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా పిట్టల బాలరాజ్ ,రవి ,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**-పది రోజులు కూడా కాలేదు అప్పుడే విమర్శల**

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నేతలంతా మతి భ్రమించి మాట్లాడుతున్నారని పది రోజులు కూడా కాని ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పిన వారి తీరు మారడం లేదని పోటీలో గెలుపు ఓటములు సహజమని అవసరం ఐతే ప్రభుత్వానికి సలహాలు




సూచనలు ఇవ్వాలి గానీ విమర్శించడమే పని గా పెట్టుకొని ప్రభుత్వం పై పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వ సంస్థలను ప్రక్షాళన చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని అన్నారు.కాంగ్రెస్ పై నమ్మకం ఉంచే ప్రజలు అత్యధిక మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఈ ప్రజా ప్రభుత్వంలో వారికి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారని స్పష్టం చేశారు.అనంతరం పోట్ల నాగేశ్వర్ రావు బాలసాని లక్ష్మీనారాయణ రాయల నాగేశ్వర్ రావులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ సంక్షేమాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా పని చేస్తున్న ప్రభుత్వంపై ప్రతి పక్ష నేతలు విషం చిమ్ముతున్నారని అన్నారు.ఇకనైనా తప్పుడు ప్రచారాలు మాని ప్రజలపై ప్రజా సంక్షేమానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

# సంపత్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది..

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి కుటుంబానికి ఎల్ల ప్పుడూ బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో పాగాల సంపత్ రెడ్డి సంతాప సభలో హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబసభ్యులను పరామర్శించి సంతాప సభలో పాల్గొన్నారు... సంతాప సభలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. -దాదాపు 14సంవత్సరాల నుంచి కలిసి ఉన్నాం.. ఈ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ బ్రాహ్మండంగా ఉంది..మనందరం పార్టీకి అండగా ఉన్నాం..జనగామ జిల్లా నుంచి స్టేషన్ ఘన్ పూర్, జనగామ నుంచి అద్భుతమైన ఫలితాలు ఇచ్చి విజయం సాధించాం.. ఎన్నికల ఫలితాల తెల్లవారే ఇలా జరుగుతుందని ఊహించలేదు..తెలంగాణ ఉద్యమంలో అందరూ పాల్గొన్నారు.. ఎవరూ సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ పదవుల కోసం ఆశపడి ఉద్యమంలోకి ఎవరూ రాలేదు..తెలంగాణ రాష్ట్రం కోసం 2001లో కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ రావాలి..రాష్ట్రం బాగుపడాలనే ఉద్దేశ్యం తోనే సంపత్ ఉద్యమంలోకి వచ్చారు..పార్టీ కోసమే నిరంతరం కష్టపడే వ్యక్తి..ఉద్యమంలో ఏనడూ పైసలు సంపాదించలేదు..గ్రామీణ ప్రాంతాల్లో నీకారుసుగా ఉన్న నాయకుల్లో సంపత్ మొదటీ స్థానంలో ఉన్నాడు..కెసిఆర్ మనసులో ఉన్న వ్యక్తి...చిరస్మరణీయడు..మా ఉద్యమకారుడు సంపత్ కి మంచి స్థానంలో పదవి కట్ట బెట్టాలని ప్రతిసారి సీఎం కేసిఆర్ గుర్తు చేసేవారు..ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఇవ్వాలని సీఎం కెసిఆర్ జడ్పి చైర్మన్, పార్టీ అధ్యక్షులు పదవులు అప్పగించారు..2001లో మొదటి నుంచి ఉద్యమంలో పని చేసారని ని పదవిని సీఎం కెసిఆర్ అప్పగించారు..సంపత్ మీద కెసిఆర్ కి ఏనలేని ప్రేమ ఉంటుంది..సంపత్ కుటుంబంకు వ్యక్తిగతంగా ఆండగా ఉంటా..అయనకు ఉన్నా అప్పు తీర్చే బాధ్యత మేమే తీసుకుంటాం...వారి కుటుంబంకు ఏలాంటి ఇబ్బంది కలుగనివ్వం..ఎవరూ మనుసును గాయం చేసుకోవద్దు.. మమ్మల్ని మాత్రం అక్కున చేర్చుకొన్నారు..ఖచ్చితంగా 5 సంవ







త్సరాల్లో నాయకులు కార్యకర్తలకు ఎలాంటి భాద వచ్చిన మేమున్నాం..కెసిఆర్ నాయకత్వంలో మనం మళ్ళీ గెలుస్తాం..అందరం ఓపిక పడుదాం...గులాబీ జెండాకు అండగా ఉందాం..సంపత్ అన్నకు వేలాది మంది తరలి వచ్చి ఘనమైన నివాళులు అర్పించారు.. పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటారు..ఉమ్మడి వరంగల్ లోని ఉద్యమం కారుల అందరికి సీఎం కెసిఆర్ పెద్దపేట వేశారు..

# విచారణ చేపట్టిన అధికారులు

**అక్షిత న్యూస్ ఎఫెక్ట్**

**అక్షత న్యూస్ రాయపర్తి**

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు వేలకు తెరుచుకొని బడి అనే అనే శీర్షిక అక్షిత తెలుగు జాతీయ పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వివరాల్లోకెళ్తే రాయపర్తి మండలం కొలనుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలనను పాటించడం లేదనికథనం ప్రచురితమైంది దీనిపై అధికారులు స్పందించి బుధవారం కొలనుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విచారణ చేపట్టారు. మండల నోడల్ ఆఫీసర్ సుజన్ తేజ, కాంప్లెక్స్ హెచ్ఎం పద్మాలత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమాచారాన్ని సేకరించి నివేదికను సమర్పిస్తామని అన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు

**సముచిత స్థానం.ఎక్ నాథ్ దున్గే.**

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమర్షిత స్థానం దక్కుతుంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్నాథ్ దున్గే.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మార్పు కవాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో 6 గ్యారంటీలతో ఓటర్లకు అస్తం పార్టీ చేరువైంది.అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను రెండు రోజుల్లోనే అమలు చేశారు. మిగిలిన



నాలుగు గ్యారంటీలను 28 తారీకున కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం కావడంతో మరో రెండు గ్యారంటీలతో ప్రజల ముందుకు రానున్నారు. వందరోజుల్లోపు 6 గ్యారంటీల అమలు దిశగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికే మహిళలను ఆకర్షించిన మహాలక్ష్మి పథకం రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా ఎక్కడి వరకు ప్రయాణం చేసే దిశగా ఉన్నందున ఈ పథకానికి మహిళలు ఆకర్షితులై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేడు ఒక ఎకరం లోపు ఉన్న రైతులకు కోటి మందికి వారి ఖాతాలో రైతుబంధు జమయ్యాయి. మిగిలిన వారికి రేపు, ఎల్లుండి జమావుతాయి అన్నారు. ఉద్యోగాల కల్పన సమీక్షపై టీ.ఎస్.పి.ఎస్సీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మరికొన్ని రోజులలో నోటిఫికేషన్లు విడుదల దిశగా పవులు కలుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

# ఎంపీజే సహకారంతో ఖైదీ విడుదల




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీకి న్యాయ ఆర్థిక సహాయం చేసి విడిపించినట్లు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిక్షా కాలం ముగిసినప్పటికీ జరిమానా చెల్లించే ఆర్థిక స్థోమత లేక జైలు లోనే గడుపుతున్న నిరుపేద అభాగ్యునికి ఆర్థికంగా అండగా నిలిచి న్యాయ సహాయం అందించి విడిపించామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎంపిజే కోశాధికారి ఎండీ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం కొట్టు అదనపు అంతస్థులు కట్టు

**- బి హెచ్ ఈ ఎల్ ఎం ఐ జి లో అక్రమ నిర్మాణాలు**

**- అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారి**

రాంచంద్రపురం, అక్షిత ప్రతినిధి : కంచే చేను మేసిన చందంగా అక్రమ నిర్మాణాలను ఆపాల్సిన అధికారే అండగా నిలబడి ప్రోత్సహిస్తున్నాడు. ప్రభుత్వ అందయానికి గండీ కొడుతూ అందినకాడికి దండుకొంటున్నాడనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. రాంచంద్రాపురం సర్కిల్ పరిధిలో గల భారతీ నగర్ డివిజన్ లోని ఎం ఐ జి కాలనిలో ఎలాంటి అనుమతులు లేకుండానే కేవలం 100, 150 గజాల స్థలం లోనే మూడు, నాలుగు, ఆ పైన పెంట్ హౌస్ లు నిర్మిస్తూ, ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న అక్రమ నిర్మాణ దారుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. వీటిని నిర్మూలి%శీ%చాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారి లక్షల రూపాయల లంచం పుచ్చుకొని అండగా నిలుస్తున్నాడనే ఆరోపణలున్నాయి.

**అధికారిపై గతంలోను ఆరోపణలు....**


ఇక్కడ విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి గతం లో చందానగర్ సర్కిల్ లో పనిచేయగా ఇలాంటి అవినీతి ఆరోపణలు రావడం తో ఉన్నతాధి కారులు ఇక్కడకు బదిలీ చేశారు. కొన్నాళ్ళు బాగానే పనిచేసిన అయన గత కొంత కాలంగా మళ్ళీ లంచాలకు తెరలేపి అక్రమ నిర్మాణాలకు వంతపాడుతూ లక్షలు వెనుకేసుకుంటూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నాదని స్థానికులు వాపోతున్నారు.



ఇలాంటి అవినీతి అధికారులకు తగిన బుద్ధి చెప్పి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి..పోరెడ్డి నాగమణి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం, 14 డిసెంబర్ 2023

పేజీలు : 8


# ప్రగతి పనులను వేగిరపర్చాలి

## కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమీక్షించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ,విద్యుత్ శాఖ,గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్ తదితర శాఖల వారీగా నిర్వహిస్తున్న పనులను సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా ఎక్కడ నుండి నీటి సరఫరా జరుగుతుంది, ఎటువంటి సమస్యలు ఉన్నవి అడిగి తెలుసు కున్నారు జిల్లాలో నీరు సరఫరా చేసే సోర్స్, గ్రామంలో ఓ.హె చ్.ఎస్ ఆర్ కు సరఫరా, 595 ఫ్లోరైడ్ ...మిగతా 2లో



## శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ...

వార్త 8లో



## ఎమ్మెల్యే దొంతికి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వార్త 8లో

# కాంగ్రెస్‌తోనే పేదలకు చేయూత ...ఎక్ నాథ్ దున్గే



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏక్నాథ్ దున్గే అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో 6 గ్యారంటీలతో ఓటర్లకు ...మిగతా 2లో



# భాస్కర్ రావు ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వాముల మండల పూజలో మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామీ అభిషేఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అడవిదేవులపల్లి, దామరచర్ల జడ్పిటీసిలు కుర్రా సేవ్యా నాయక్, అంగోతు లలిత హాతిరాంనాయక్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు అన్నభిమోజు నాగార్జునచారి, అయ్యప్ప స్వామీ ఆలయ శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర రావు, మాశెట్టి శ్రీనివాస్, నాయుడు, రాము ఉన్నారు.



వార్త 2లో

## సిఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి



## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

వార్త 8లో

# ప్రగతి పనులను వేగిర పర్చాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రభావిత ఆవాస ప్రాంతాలతో సహా, ఎన్ని ఆవాస ప్రాంతాలకు శుద్ధి చేసిన నీటి సరఫరా చేస్తున్నారు.ఎంత పరిమాణంలో,ఎన్ని రోజులు నీటి సరఫరా జరుగుతోంది పూర్తి వివరాలు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ద్వారా నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.నీటి సరఫరాలో విద్యుత్ శాఖ సంబందించి ఎటువంటి సమస్య ఉన్నా అదనపు ట్రాన్స్ఫార్మర్ లేదా సాంకేతిక సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్.ఈ.ని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి వినియోగం, డిమాండ్,వ్యవసాయ కనెక్షన్ లు, విద్యుత్ సరఫరా విషయాలపై ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్.ఈ.వివరించారు. గృహ నిర్మాణం డబుల్ బెడ్ నిర్మాణంల ప్రగతి పై గృహ నిర్మాణ పి.డి.వివరించారు. ఇంకా మౌలిక వసతులు కల్పించని చోట మౌలిక వసతులు కల్పించాలని కోరారు.మున్సిపాలిటీ లు, పంచాయతీ లు విద్యుత్ బకాయిలు ఉంటే చెల్లించాలని సూచించారు. కిష్ట రాయిన్ పల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్%ఉ%అర్ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇరిగేషన్,పి.అర్.అధికారులను ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల కోసం చేయవలసిన ఏర్పాట్లు కు అన్ని చర్యలు తీసుకోవాలని,పంచాయతీ ఎన్నికల సన్నద్ధం పై జడ్.పి.సి. ఈ. ఓ ,డి.పి. ఓ వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్,జడ్.పి.సి. ఈ. ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,డి.పి. ఓ విష్ణు వర్ధన్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఎస్. ఈ, మున్సిపల్ కమిషనర్ నల్గొండ ఇంచార్జీ కందు కూరి వెంకటేశ్వర్లు,మిషన్ భగీరథ ఎస్. ఈ.డి.వెంకటేశ్వర్లు,ఎస్.పి. డి.సి.ఎల్.ఎస్. ఈ చంద్ర మోహన్,గృహ నిర్మాణ పి.డి.రాజ్ కుమార్,పంచాయతీ రాజ్ ఎస్. ఈ. తిరుపతయ్య,ఈ.ఈ.లు,డి.ఈ.లుజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డిసెంబర్ 31 లోగా వానాకాలం 2022-23 సీజన్ సి.ఎం.ఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్.సి.ఐ కి వెంటనే అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ కోరారు.బుధవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వానాకాలం 2022-23 సీజన్లో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.అర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2.78లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.అర్(93 శాతం) మిల్లర్ లు డెలివరీ చేశారని,మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల సి.ఎం.అర్ డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు వానాకాలం పూర్తి చేసిన మిల్లర్ లు యాసంగి 2022-23 సి ఎం.అర్.డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. యాసంగి 2022-23 సీజన్ కు సంబందించి 4.66 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.అర్.కు గాను ఇప్పటి వరకు 1.04 లక్షల మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.డెలివరీ చేశారని తెలిపారు.ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైస్ మిల్లర్ల వారిగా ఎన్ఫోర్స్మెంట్ టీం ల ద్వారా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు ,పౌర సరఫరాల డి.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు చేయూత ...ఎక్ నాథ్ దున్గే

(మొదటి పేజీ తరువాయి)

హస్తం మరింత చేరువైందన్నారు. అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను రెండు రోజుల్లోనే అమలు చేశారన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీలను 28 తారీకున కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం కావడంతో మరో రెండు గ్యారంటీలతో ప్రజల ముందుకు రానున్నారన్నారు. వంద రోజుల్లోపు 6 గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ముందుకు సాగుతుందన్నారు.ఇప్పటికే మహిళలను ఆకర్షించిన మహాలక్ష్మి పథకం రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా ఎక్కడి వరకు ప్రయాణం చేసే దిశగా ఉన్నందున ఈ పథకానికి మహిళలు ఆకర్షితులై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేడు ఒక ఎకరం లోపు ఉన్న రైతులకు కోటి మందికి వారి ఖాతాలో రైతుబంధు జమయ్యాయన్నారు. మిగిలిన వారికి రేపు, ఎల్లుండి జమావుతయన్నారు. ఉద్యోగాల కల్పన సమీక్షపై టీఎస్ పిఎస్సీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ల విడుదల దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పావులు కదుపుతుందన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సంక్షేమ, ప్రగతి ఫలాలను అందించనుందన్నారు.

# సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్,అక్షిత బ్యూరో:**

మడికొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో నిర్వహించిన జోనల్ లెవెల్ %××% సైన్స్ ఫెయిర్ కు విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యుడు కే,ఆర్ నాగరాజు కు పాఠశాల విద్యార్థులు వెల్కమ్ బ్యాండ్ లతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలోకి వెళ్లి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూస్తూ విద్యార్థులను వాటి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అభినందనలు తెలియజేసి అనంతరం పాఠశాల యాజమాన్యం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు చాలా కష్టపడి చదివి ఉన్నత స్థాయి వెళ్ళి మీ తల్లిదండ్రులు మంచి పేరు తీసుకొని రావాలని వారు తెలియజేశారు. సైన్స్ ఫెయిర్ లో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సెక్రటరి శారదా రాణి, ఆర్ సి ఓ విద్య రాణి స్కూల్ ప్రిన్సిపల్ ఉమ మహేశ్వరి, డి సి ఓ లు సమ్మయ్య, బిక్షపతి, స్కూల్ సిబ్బంది తో పాటు మండల అధ్యక్షుడు తోట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు, లింగమూర్తి, రవీందర్, జ్యోతి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించండి: మంత్రి కొండా సురేఖ

**వరంగల్,అక్షిత బ్యూరో :**

వచ్చే సంవత్సరం 21-02-2024 నుండి నిర్వహించే మహా జాతర సమ్మక్క సారలమ్మ మేడారం జాతర స్థలా ల్లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి మరియు. యాత్రికుల కోసం షాపింగ్ కాంప్లెక్స్, విశ్రాంతి గదు లు, తాగునీటి నిర్మాణాలు, మండపం వంటి శాశ్వత సౌ కర్యాలను ఏర్పాటు చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని, అట్టి పనులు చేపట్టేందుకు బడ్జెట్ మంజూ రు కోసం శాఖల వారీగా ప్రతిపాదించిన ప్రతిపాదనను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందచేశారు.



# భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ



## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారానికై తగు మార్గదర్శకాలను ప్రతిపాదించేందుకు గాను ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ధరణి పనితీరు, భూ సంబంధిత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు డా.బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో



సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి దామోదర రాజనర్సింహా, రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, తదితర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వేసిన కోనేరు రంగారావు కమిటీ మాదిరిగానే ఈ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. భూసంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా ఈ కమిటీ ప్రతిపాదనలను సూచించాలన్నారు. ఈ కమిటీలో మంత్రులతోపాటు రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, భూ సంబంధిత చట్టాల్లో నిష్ణాతులు సభ్యులుగా ఉండాలన్నారు. ధరణి ప్రారంభంనుండి ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలపై సవివర



నివేదిక అందచేయాలని ముఖ్యమంత్రి సి.ఎస్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో సి.ఎం.ఓ అధికారులు శివధర్ రెడ్డి, శేషాద్రి, షా-నవాజ్ ఖాసీంలు పాల్గొనగా, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రైతు ప్రతినిధులు కోదండ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్ రెవిన్యూ అసోసియేషన్ ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.



# ప్రతి హామీని ఖచ్చితంగా అమలు చేస్తాం

## పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండల కేంద్రంలో తొలిసారిగా ఆయన పర్యటించారు. ముందుగా ఈ బయ్యారం క్రాస్ రోడ్లో గల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ స్త్రీలతో కలిసి భారీ ర్యాలీగా వెళుతున్న పాయంకు మల్లారం గ్రామం వద్ద మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ మద్దులగూడెం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జానంపేట గ్రామంలో హనుమాన్ ఆలయం నుండి సాయిబాబా ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు డాన్సులతో డీజే పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయం చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటారని తెలియజేశారు. కుటుంబంలో సభ్యుడు వలె ప్రతి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు,బొడా ఈశ్వర్, గంగిరెడ్డి సంజీవ రెడ్డి, గట్లా శ్రీనివాస్ రెడ్డి, సూరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్లు కళ్యాణి, ఈసం భవతి, కృష్ణంరాజు, ఉడుముల రవి, పాయం అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమి

## అధికారులు తక్షణమే స్పందించాలంటున్న గ్రామస్తులు

**అక్షిత న్యూస్ రాయపర్తి**

గ్రామంలోని పేదలకు డబుల్ బెడ్ రూములకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సంఘటన రాయపర్తి మండలం తిరుమలయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే 30 సంవత్సరాల క్రితం మాజీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగింది వాటిలో ఇంటి నిర్మాణం చేసుకోకపోవడంతో ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ ప్రభుత్వ స్థలంలో నిరుపేదలకు 60డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించడం కోసం ఆ స్థలాన్ని కేటాయించడం జరిగింది. కాగా గత కొన్ని సంవత్సరాలుగా మంజూరు అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం టెండర్ కాకపోవడంతో పనులు ప్రారంభం కాకపోవడం వల్ల ఈ స్థలం గత కొద్ది రోజులుగా ఖాళీగానే మిగిలిపోయింది.

దీన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఈ స్థలం తమదే అంటూ ముగ్గులు పోసుకొని ఇంటి నిర్మాణం కోసం పిల్లర్లను తీస్తూ నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని చూసిన మరికొందరు తాము కూడా ఇంటి నిర్మాణం చేసుకుంటామని వారు కూడా పనులను ప్రారంభించారు. ఇలా ఎవరికివారుగా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అసలు నిరుపేద కుటుంబాలకి అందాల్సిన ప్రభుత్వ భూమి అనర్హులకు ఇండ్ల స్థలంగా మారింది. ఇంత జరుగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయమని తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని అర్హులైన పేదలకు అందే విధంగా చూడాలని వశపాక రాజు, బరిగెల యాకయ్య, వశపాక వెంకన్న , గజవెల్లి సందీప్,ఉప్పుల శివ, మనీ పాటి నరేష్, వశపాక సునీల్,చిట్ట%శీ%మౌనిక, పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





# మంత్రి పొన్నంకు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం

## స్వాగత కార్యక్రమంలో జేబుదొంగల చేతివాటం

**బెజ్జంకి, అక్షిత న్యూస్**

రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి మానకొండూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన పొన్నం ప్రభాకర్ కు బుధవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ స్టేజ్ వద్ద రాజీవ్ రహదారిపై బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ శ్రేణులు బాణ సంచాలు, టపాసులు కాల్చి పుష్పగుచ్చాలు అందిస్తూ..పూలమాలలు వేస్తూ..శాలువాలు కప్పి..గజమాలతో ఘన స్వాగతం పలికారు. రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,పులి కృష్ణ,మంకాల ప్రవీన్,శానకొండ శరత్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పుష్పగుచ్చం అందించి మంత్రి పొన్నంకు స్వాగతం పలికారు.పదేండ్ల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటులో బాగాస్వాములైన నియోజకవర్గ ప్రజలకు,తన రాకకు స్వాగతం పలకడానికి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.అయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

**బెజ్జంకి క్రాసింగ్ వద్ద మంత్రికి ఘన స్వాగతం..**

మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా మానకొండూర్ నియోజకవర్గానికి విచ్చేసిన పొన్నం ప్రభాకర్ కు మండల గౌడ సంఘం అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్,మాజీ ఎఎసీ చైర్మన్ అక్కరవేణీ పోచయ్య,కాంగ్రెస్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,రొడ్డ మల్లేశం,మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు,గూడెల్లి శ్రీకాంత్,మెట్ట నాగరాజు,బోయినిపల్లి రామచందర్ రావు,జెల్లా ప్రభాకర్,మనాల సాయిబాబా, తిప్పారపు సురేశ్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువ కప్పి ఆత్మీయ సన్మానం చేశారు.

**మంత్రికి ఆటోడ్రైవర్ల వినతిపత్రం..**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం స్వాగతిస్తున్నామని..ఆటోడ్రైవర్ల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గం చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు రామంచ మల్లేశం అధ్వర్యంలో ఆటోడ్రైవర్లు వినతిపత్రమందజేశారు.

**మంత్రి స్వాగతంలో జేబుదొంగల చేతివాటం..**

మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు రేగులపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన స్వాగత కార్యక్రమంలో జేబుదొంగలు తమ చేతివాటం ప్రదర్శించారు.పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి జేబుదొంగలను గుర్తించి విచారణ చేపట్టారు.చర్ల అంకిరెడ్డి పల్లి,శనిగరం గ్రామాలకు చెందిన పిల్లి కిష్టయ్య (రూ.4000)సల్ల తిరుపతి(రూ.1500) నగదు అపహరణకు గురైనట్టు వాపోయారు.కొహెడ మండలం బస్వాపూర్ గ్రామం వద్ద మంత్రి పొన్నం స్వాగత కార్యక్రమంలో జేబుదొంగలు పెద్ద మొత్తంలో నగదును అపహరించినట్టు పలువురు తెలిపారు.



# రాష్ట్ర మెప్మా ఆర్పీల సంఘం అధ్యక్షులుగా చంద్రకళ





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పురపాలక సంఘాల మెప్మా ఆర్పీల సంక్షేమ సంఘ చైర్మన్, తెలంగాణ మునిసిపల్ ఛైర్మన్స్ ఛాంబర్ చైర్మన్ వెన్రెడ్డి రాజు అధ్యక్షతన రాష్ట్ర కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా జ్యోస్న తిరునగరి, అధ్యక్షులుగా జాజుల చంద్రకళ (మిర్యాలగూడ), ఉపాధ్యక్షులుగా పద్మ (జహెచ్ఎంసి), బలా మనీ మేడ్చల్, మంజుల (బడంగ్ పెట్), ప్రధాన కార్యదర్శిగా రేవతి (జనగామ్), సంయుక్త కార్యదర్శిగా శోభన (చౌటుప్పల్), సుభద్ర (గజ్వేల్), హాజ్ర (గద్వాల్), కోశాధికారిగా పద్మ (అదిలాబాద్) ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఈ సమావేశం నిర్ణయించింది.

# చిరుధాన్యాలతో ఆరోగ్యం .. మొలుగూరి గోపి

**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

నిత్యం చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం చాలా బాగుంటుందని సిరి ఫౌండేషన్ ఛైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాగులు, కొర్రలు, అండుకొర్రలు, సామలు, అరికలు, జొన్నలు తదితర పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, రసాయన రహితంగా చేయాలని వివరించడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుత రోజులలో మనం తీసుకునే రసాయన భోజనంతో అనేక రకాల జబ్బులు సోకుతున్నాయన్నాయన్నారు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ మనం నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను భోజనంగా తీసుకోవాలని, దీంతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. మనతో పాటు మన భవిష్యత్తు తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటినుంచే చిరుధాన్యాల సాగు చేయాలని, ఆహారంగా తీసుకోవాలని కోరడం జరిగింది. భారత దేశం ప్రతిపాదన మేరకు 2023 ఏడాదిని ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగిందని వివరించారు. చిరుధాన్యాలు తరతరాలుగా భారతీయ సమాజానికి ఆహార భద్రత కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బజ్జూరి అచ్చిరెడ్డి, నూక పొంగు వెంకన్న, సారగుండ్ల రామకోటి, వంగవీటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్పొరేషన్లు సాంకేతికను అందిపుచ్చుకోవాలి



## రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టాలి

## 14 కార్పొరేషన్ల ఉన్నతాధికారులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అన్నారు.బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడోరోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు. బుధవారం సమావేశంలోవ్వయసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్, టీఎస్ ఆగ్రో, మార్క్ ఫెడ్, టీఎస్ డీసీ, టీఎస్ ఎస్ ఓసీఏ, ట్రైబ్స్, హాకా, తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్దతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్దతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్దతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు.ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్ధంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్దతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యతతీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు, ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా, రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.



# కూలీలకు గాయాలు...

## భాస్కర్ రావు పరామర్శ





**దామరచర్ల, అక్షిత న్యూస్ :**

దామరచర్ల మండలం జైత్రాం తండా గ్రామానికి చెందిన 10 మంది గిరిజన వ్యవసాయ కూలీలు నాట్లు వేయడానికి నల్లగొండ దగ్గర ప్రాంతానికి వెళ్లి వస్తుండగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామం వద్ద ఆటో డివైడర్ కు ఢీ కొని కింద పడడంతో అందులో ఉన్న సాయి, శాంతి,కాంతి, సేవురి, సైది, అరుణ అనే కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని చెప్పారు. హుటాహుటిన మాజీ ఎమ్మెల్యే కూడా ఆసుపత్రికి చేరుకొని ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంటే వారిని హైదరాబాద్ లో నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుటకై డైరెక్టర్ తో మాట్లాడారు. వారి వెంట డాక్టర్ అడావత్ నాగేశ్వర రావు, సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరథ, డ్యూటీ డాక్టర్లు తదితరులున్నారు.

# తెలంగాణలో చలి పంజా.. హెచ్చరించిన ఐడీఎం

**హైదరాబాద్, అక్షిత న్యూస్ :**

తెలంగాణలో చలి రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నది. బుధవారం మరింత పెరిగింది. మరో వైపు రాబోయే రెండు మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆ తర్వాత తగ్గుతుందని పేర్కొంది. మళ్లీ నెలాఖరున పెరుగుతుందని, చలికి తోడు చలిగాలులు వీస్తాయని అంచనా వేసింది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతాయని.. సాధారణం కంటే డిగ్రీ కంటే తక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 12–13 డిగ్రీల మధ్య నమోదవుతాయని తెలిపింది. రాజేంద్రనగర్‌లో12.5, మెదక్‌లో 12.8 డిగ్రీల అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 28–31 డిగ్రీలుగా నమోదవుతుండగా.. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల సెల్సియస్, మెదక్ 12.8, పటాన్‌చెరులో 13.2, ఆదిలాబాద్‌లో 13.7, హకీంపేటలో 14.5, హనుమకొండలో 15, దుండిగల్‌లో 15.7, రామగుండంలో 14.6, నిజామాబాద్‌లో 16.1, హైదరాబాద్‌లో 16.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. ఖమ్మంలో 17, మహబూబ్‌నగర్‌లో 18.5, భద్రాచలంలో 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు వివరించింది.

# ప్రభుత్వాలు పరిశోధనలపై దృష్టి సారించాలి

## రచయిత అల్లం రాజయ్య






**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధనలపై దృష్టి సారించి సాంకేతిక అభివృద్ధికి తోడ్పడాలని కవి, రచయిత అల్లం రాజయ్య అన్నారు. బుధవారం అల్లం కిరణ్ 16వ వర్ధ%శీ%తిని పురస్కరించుకొని స్థానిక మిర్యాలగూడలోని లోటస్ పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లం రాజయ్య మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు నూతన పరిశోధనల కోసం ప్రపంచ దేశాలకు వెళ్లి అగ్రరాజ్య లహంకారానికి బలి అవుతున్నారని, అందులో భాగంగానే అల్లం కిరణ్ కూడా బ్రెయిన్ ట్యూమర్ కు సంబంధించిన పరిశోధన కోసం అమెరికా వెళ్లి తుపాకుల తూటాలకు బలి కావడం జరిగిందని అన్నారు. మన దేశం కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు దూసుకుపోవడం జరుగుతుందని మరికొంత పరిశోధనా శాలలను అభివృద్ధి చేసినట్లయితే సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అల్లం కిరణ్ ఆచరణ సాధించడం కోసం విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం అతని పేరు మీదుగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో మెడల్ బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వరప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, సమూహ రైటర్స్ ఫోరం కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, అల్లం శోభ, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి,కందుకూరి సుదర్శన్, ట్రస్మా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ సాహితీ హరికృష్ణ, శర్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయపర్తి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి అధ్యక్షత వహించగా వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు తమ నివేదికలను సమావేశంలో వివరించగా, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు. అనంతరం ఎంపీపీ అనిమిరెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఎంపీడీఓ %+% కిషన్ తహసీల్దార్ శ్రీనివాస్ వివిధ గ్రామాల ఎంపీటీసీ లు, సర్పంచ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

## హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి నేత శంకర్ నాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని బండి కన్వెన్షన్ హాల్లో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా నిర్వహించారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా గత నెల రోజులుగా ప్రతి ఏటా నిర్వహించే ఆనవాయితీలో భాగంగా బండి కన్వెన్షన్ హాల్లో మాల ధారణ చేసిన స్వాములకు నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కార్తీకమాసం చివరి రోజైన బుధవారం శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో కేరళ సాంప్రదాయ పద్ధతుల్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా మాలధారణ స్వాములు పాల్గొన్నారు. గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భజన కార్యక్రమాన్ని అధ్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు. స్వామి కీర్తనలు,భజనలల్లో స్వాములు భక్తులు భక్తి పారవశంతో మునిగితేలారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్అర్) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ పట్టణ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నెలరోజుల పాటు నిర్వహించిన ఉచిత అన్నదాన వితరణకు స్వస్తి పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, మంత్రాల రుణాల్ రెడ్డి, గార్లపాటి శేఖర్ రెడ్డి, ఎర్రెడ్ల వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, పందిరి అనిత, మల్లారెడ్డి, దైద కాశయ్య, అబ్బాస్, పొదిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికై కృషి చేయాలి

## రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా నడుస్తూ ఉచితంగా ప్రజాసేవ,ప్రభుత్వ సేవ చేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలను ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా జర్నలిస్టు స్కీం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 24 వేల మంది పాత్రికేయ కుటుంబాల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. మీడియా సహాయం లేకుండా ఏ ఒక్కరూ అధికారంలోకి రాలేరని తెలిపారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లను నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సమావేశం ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత విద్యుత్తు ఇవ్వడంతోపాటు హెల్త్ కార్డులు,ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇప్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా చూడాలన్నారు. జర్నలిస్టులకు వృత్తిరీత్యా తగిన గౌరవ మర్యాదలు గుర్తింపును ప్రభుత్వం ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక గృహాన్ని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు.
ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థలు ఇచ్చిన గుర్తింపు కార్డుల ఆధారంగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారి కి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అవ్వాలని కోరారు. నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులకు శాసన సభ్యులందరికీ అసోసియేషన్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిసిసిబి సిఈవో గా అబ్దుల్ ఉర్ రెహమాన్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో గా అబ్దుల్ ఉర్ రెహమాన్ నియామకమైనారు. బుదవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషయ్య బ్యాంక్ డైరెక్టర్లు సిబ్బంది తదితురులు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వానిధి పథకం లో మరికొంత మందికి అవకాశం కల్పించండి

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

## 6 వేల మంది వీధి వ్యాపారులను గుర్తించండి....

## 14 -21 వరకు వీధి వ్యాపారులకు క్యాంపులు...


**వరంగల్,అక్షిత బ్యూరో:**



స్వానిధి పథకం లో భాగం గా మరికొంతమంది స్ట్రీట్ వెండర్ (వీధి వ్యాపారులు)లకు అవకాశం కల్పించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో మెప్మా అధికారుల తో జరిగిన సమావేశం లో కమీషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఎం స్వానిధి పథకంలో భాగంగా ఇప్పటికే నగర వ్యాప్తంగా 30 వేల మంది వీధి వ్యాపారులను గుర్తించి వారికి రుణాలు అందజేసి,దేశ వ్యాప్తంగా అగ్రగామిగా నిలిచామని గుర్తుచేసిన కమిషనర్, నగరవ్యాప్తంగా మరో 6 వేల మంది కొత్తగా వీధి వ్యాపారులను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం సూచించడం జరిగిందని ఇందుకోసం గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని, స్ట్రీట్ వెండర్స్ ప్రొఫైలింగ్ లో భాగంగా ఈనెల 14-21 వరకు వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా కొత్తగా నమోదు చేసుకోవడం, ఇప్పటికే నమోదు అయిన వారికి ఇన్సూరెన్స్,లేబర్ కార్డ్ వంటి వాటిని అందజేయడం తో పాటు ప్రభుత్వం పథకాలలో వారిని భాగస్వామ్యులను చేయాలని, యు ఎల్ బి లకు సంబంధించి నమోదు ను బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణ లోగల మెప్మా కార్యాలయం లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమం లో బ్యాంకర్ ల సేవలు వీధి వ్యాపారులకు అందజేయడానికి వారం పాటు నిర్వహించే ఇట్టి క్యాంప్ లో రోజు వారిగా ఆయా బ్యాంక్ అధికారులు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని, మెప్మా నుండి ఉపాధి కల్పన కోసం స్టీల్ బ్యాంక్(బర్తన్ బ్యాంక్- స్టీల్ పాత్రలు అద్దెకివ్వడం ద్వారా ఉపాధి పొందడం) ప్రారంభించు కోవడం జరిగిందని, ప్రతి డివిజన్ కు ఒక బర్తన్ బ్యాంకు చొప్పున 66 డివిజన్ ల వ్యాప్తం గా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామం నందు క్రిస్మస్ పండగ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మైదానం రాయిని గూడెం ప్రాంగణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు డిసెంబర్ 21, 22 ,23, 24 తేదీలలో నిర్వహించనున్నారు అని రాయినిగూడెం గ్రామం అంబేద్కర్ యూత్ సభ్యులు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరిడేపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు క్రీడాఅభిమానులు క్రీడాకారులు పాల్గొని కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆర్గనైజింగ్ టీం సభ్యులు తెలిపారు. వివరాలకు మరియు దాతలు ఎవరైనా 9542123924, 9550352534, 8978682840 మొదలైన ఆర్గనైజింగ్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంకి ఘనంగా సన్మానం

## - సత్కరించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నకిరేకల్ నియోజకవర్గం నుండి పోటీచేసి రాష్ట్రంలోనే పార్టీలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేముల వీరేశమును ఈరోజు నకిరేకల్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ జమీరొద్దిన్, వార్డు సభ్యులు లేంకల ప్రవీణ్, లవణం సాయి, ఎదుగాని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి శుభాకాంక్షలు తెలిపిన గుర్రం సత్యనారయణ



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని జీపీఆర్ ట్రస్ట్ చైర్మన్ బృందా హాస్పిటల్ మేనేజ్మెంట్ గుర్రం సత్యనారాయణ ట్రస్ట్ సభ్యులు మర్యాదపూర్వక కలిసిన శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల రిజ్వేషన్లను సవరించాలి

## మాజీ సర్పంచ్ నాగవెళ్ళి మధు

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి**

త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్నటువంటి రిజ్వేషన్లపై సమీక్షించి సవరించాలని వేములపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగవెళ్ళి మధు అన్నారు. బుధవారం మండల పరిధిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేములపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గత రెండు పర్యాయాలు జనరల్ కేటగిరికి కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగుస్తుందని, తిరిగి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న రిజ్వేషన్లను రొటేషన్ పద్ధతిలో కాకుండా జనాభా ప్రాతపదికన సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు రిజ్వేషన్లను నిర్ణయించి తదుపరి గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని అధికారులను, ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



# మాజీ సిఎం కేసిఆర్ ని పరామర్శించిన తుమ్మల

ఖమ్మం/ అక్షిత బ్యూరో :
సికింద్రాబాద్ యశోదా హాస్పిటల్లో తుంటి శాస్త్ర చికిత్స పొందిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బదవారం పరామర్శించారు.



# శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ కి చెందిన కాలనీ వాసులు, తదితరులు అభిమానులు బుధవారం శేరిలింగంపల్లి శాసనసభ్యులుగా మూడోసారి భారీ విజయంతో గెలుపొందిన రికెపూడి గాంధీని కలిసి అభినందనలు తెలియజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారి టీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజ కవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని చెప్పారు. మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్**



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోస్క వెంకటయ్య మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావాత్ శంకర్ నాయక్ వేములపల్లి లోని బోస్క వెంకటయ్య పార్ధివ దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాకప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ బల్టోతానికి బోస్క వెంకటయ్య చేసిన సేవలను కొని యాడారు. మృతుని కుటుంబానికి రూ. 5వేలు ఆర్ధిక సహాయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోస్క వెంకటయ్య దహనం ఖర్చుల నిమి త్తం డిసిసి అధ్యక్షుడు కేతావాత్ శంకర్ నాయక్ మృతునికుటుం బానికి రూ 5000 నగదు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య టీపీసీసీ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి ఎస్సి సెల్ జిల్లా వైస్ ఛైర్మెన్ పుట్టల శ్రీనివాస్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చలబట్ల శ్రీనివాస్ రెడ్డి, పుట్టల శ్రీను, గురువయ్య, జూలిపాల వెంకట్ రెడ్డి, పగడాల శ్రీను, సైదులు, ఎన్ ఎస్ యుఐ లీడర్ బొంగర్ల వినోద్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం రాజనర్సింహ ను కలిసిన డా, పరంజ్యోతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడ్డ క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి చేసినటువంటి దామోదరం రాజనర్సింహను విద్యావేత్త వయాసిస్ పాఠశాలల అధినేత డాక్టర్ జెఎస్ పరంజ్యోతి మర్యాదపూర్వకంగా కలుసు కొని పూల మొక్కను అందించారు కొత్తగా తెలంగాణలో ఏర్పడి నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమం దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు విజ్ఞప్తి చేసినారు.

# ఎమ్మెల్యే దొంతికి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అక్షిత న్యూస్ నెక్కొండ**



నర్సంపేట శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత తొలిసారి నెక్కొండ మండల కేంద్రానికి విచ్చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా. దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులకి కార్యకర్తలకి తగిన గుర్తింపునిస్తూ కాపాడుకుంటానన్నారు అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేరుస్తానన్నారు నర్సంపేట నియోజకవర్గం లో నెక్కొండ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానన్నారు అనంతరం తొలిసారి శాసనసభ్యులుగా నెక్కొండ మండల కేంద్రానికి విచ్చేసిన దొంతి మాధవ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు శాలువాలతో సత్కరించుకున్నారు . ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. ఓ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్. మండల నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి. కుసుమ చెన్నకేశవులు. ఈదునూరి సాయి కృష్ణ. కొల్లి వెంకట సుబ్బారెడ్డి. కామారెడ్డి సుధాకర్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి. పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్. పోలిశెట్టి భాను. ఈదునూరి దిలీప్. రామారావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి..పోరెడ్డి నాగమణి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పోరెడ్డి నాగమణి అన్నారు బుధవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామంలో వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో నీరు లభ్యత లేకపోవడంతో ఆయకట్టుకు నీరు వదిలే అవకాశం లేదని ఆమె తెలిపారు. రైతులు వ్యవసాయ భూములను బీడులుగా వదిలి వేయకుండా ఆరుతడి పంట లైన మినుము, పెసర, ఉలవ, బొబ్బెర, జొన్న, రాగి, సజ్జ లేదా పశు గ్రాసాన్ని సాగు ఆమె సూచించారు. రైతులందరూ వారి యొక్క భూములను భూసార పరీక్షలు చేయించుకోవాలని, మట్టి నమూనాలను సంబంధిత మండల వ్యవసాయ కార్యాలయానికి తీసుకువచ్చి భూసార పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. భూసార పరీక్షల ద్వారా భూమిలో ఏ ఏ పంటలు పండుతాయని నిర్ధారణ అవుతుందన్నారు. దీని ద్వారా రైతులు ఎరువులు ఏ విధంగా వేసుకోవాలని తెలుస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంఏఓ జి.సరిత, ఏఈవోలు అజ్మీర సైదులు. ఎండి.షరీఫ్. ఎస్ వెంకన్న. ఎఫ్పిఓలు, రైతులు ఉన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డిబిఎల్ఆర్ ను జర్నలిస్టులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దిన్, ఎండి. అస్లా%శీ%, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంత్రులను కలిసిన భద్రకాళి దేవాలయం సహాయ కమిషనర్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

తెలంగాణా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని తెలంగాణా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను వరంగల్ శ్రీ భద్రకాళి దేవాలయ సహాయ కమిషనర్ కార్యనిర్వణాధికారి శ్రీమతి శేషుభారతి దేవాలయ అర్చకులు శ్రీ సత్యం లు హైదరాబాద్ లో కలసి శుభాకాంక్షలు తెలిపి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదములు అందచేశారు. భద్రకాళి ఆలయానికి రావలసినదిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతా రావు, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామల సునీత తదితరులు వున్నారు.

